بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3
సంచిక 29
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

19 జూన్ 2018, 05 జుల్ ఖాయిదహ్ 1439 హి.ఖ, 19 వఫా 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَا اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً
وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً
وَّقِنَا عَذَابَ النَّارِ

" ఓ మా ప్రభువు! మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములను ప్రసాదించుము. పరలోకము నందు కూడ సౌభాగ్యములను ప్రసాదించుము. మమ్ము నరకాగ్ని నుండి రంక్షించుము" **(బఖ్రహ్ : 202)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**మీరు అల్లాహ్‌కు అంకితమైనచో నిశ్చయముగా అల్లాహ్ మీవాడేనని గుర్తుంచుకొనుము. మీరు నిద్రించినచో మీ కొరకు అతడు జాగరణ చేయును. మీరు శత్రువుల పట్ల ఎమరుపాటుగా ఉన్నను అతడు వారిని కనిపెట్టుకొని యుండును. వారి యుక్తులను భంగపరుచును. మీ అల్లాహ్ యందే ఏ మహిమలు గలవో మీరింత వరకు ఎరుగరు. ఒకవేళ మీరెరిగినచో ఏ ఒక్కరోజు కూడ ప్రపంచము కొరకు మీరు ఇంతగా దు:ఖించరు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మీరు అల్లాహ్‌కు అంకితమైనచో నిశ్చయముగా అల్లాహ్ మీవాడేనని గుర్తుంచుకొనుము. మీరు నిద్రించినచో మీ కొరకు అతడు జాగరణ చేయును. మీరు శత్రువుల పట్ల ఎమరుపాటుగా ఉన్నను అతడు వారిని కనిపెట్టుకొని యుండును. వారి యుక్తులను భంగ పరుచును. మీ అల్లాహ్ యందే ఏ ఏ మహిమలు గలవో మీరింత వరకు ఎరుగరు. ఒకవేళ మీరెరిగినచో ఏ ఒక్కరోజు కూడ ప్రపంచము కొరకు మీరు ఇంతగా దు:ఖించరు. సంపధ గల ఒక వ్యక్తి ఒక పైసా పోగొట్టుకున్నచో ఏడ్చునా? విలపించునా? వినాశనంను ఆశించునా?. ప్రతి అవసరమును అల్లాహ్ తీర్చునని, అతడే ఒక గొప్ప కోషాగారమని మీరేరిగినచో ప్రపంచ సంపదల కొరకు మీరిట్లు చేయుదురా?. అల్లాహ్ ఒక ప్రియమైన కోషాగారము. అతనిని గుర్తించుము. అడుగడున మీకతడు సహాయపడును. అతడు లేనిచో మీరు శూన్యులు. మీ యుక్తులు, మీ సాధనాలన్నియు వ్యర్థమయమే. ప్రపంచ సాధనాలపై పూర్తిగా ఆధారపడి ఉన్న ఇతర జాతులను మీరు అనుసరించకుము. పాము మట్టిని తిన్నట్లుగానే వారు ప్రాపాంచిక మట్టిని తిని ఉన్నారు. రాబంధులు, కుక్కలు మృత మాంసమును తినగోరినట్లే వారు కూడ అపవిత్రతకు అలవాటు పడ్డారు. వారు అల్లాహ్ నుండి చాలా దూరంలో ఉన్నారు. మానవులను పూజించిరి, పంది మాంసంను తినిరి. మధ్యపానంను నీటి వలె సేవించిరి. హద్దులు దాటి ఆస్తిపాస్తులపై ఆధారపడినందుకు, అల్లాహ్‌ను సహాయము నడుగనందుకు వారు మృత్యువాత పడిరి. గూటి నుండి ఎగిరిపోయిన పావురము వలే వారిలో నుండి ఆత్మలు వెళ్ళిపోయినవి. వారిలో ప్రాపాంచిక వ్యామోహము వ్యాపించినది. అది వారి అంతరగమును పూర్తిగా నాశనము చేసినది. కనుక మీరు ఆ రుగ్మతలకు భయపడుము. హద్దులు మీరకుండా అవసర నిమిత్తము సాధనాలను ఉపయోగించుకోనుటను నేను తప్పు పట్టడం లేదు. కాని వాటి నౌనంగు అల్లాహ్‌ను విస్మరించి, పూర్తిగా ప్రపంచ వ్యామోహములో మునిగి, వాటికే బానిసలైన ఇతర జాతుల ననుసరించుటను నేను అడ్డుకొంటున్నాను. ఒకవేళ మీకు దృశ్య శక్తి ఉన్నచో అల్లాహ్‌యే సర్వస్వమని, ఇతరములన్నియు వ్యర్థమైనవని మీకు కనిపించును. అతడు కోరనిచో మీరు మీ చేతులను దగ్గరకు గాని, దూరము గాని చేయలేరు. ఇట్టి చర్యను ఒక మృతుడు పరిహసించును, విచారము! పరిహాసించుట కంటే అతడు మరణించిననే బాగుండేడిది.

జాగ్రత్తా! ఇతర జాతులను చూచి వారికి పోటి పడకుము. వారు ప్రపంచ పథకాల యందు చాలా ప్రగతి పొందివున్నారు. వారిని చూచి వారి అడుగుజాడలపై నడుచుటకు ప్రయత్నించకుము. వినుము!. మిమ్ము ఆహ్వానించు అల్లాహ్ పట్ల వారు ఎమరుపాటుగా ఉన్నారు. అతడిని వారురెగరని తెలుసుకొనుము. వారి దైవమెవరు?. కేవలం ఒక మానవ మాత్రుడే. అందుకే వారు విస్మరించబడిరి. ప్రపంచ కార్యక్రమాల నేను మిమ్ము అడ్డుకోవడం లేదు. కాని ప్రపంచమునే సర్వస్వమని భావించు వారిని మీరు అనుసరించకుము. మీరు తలపెట్టు కార్యము ప్రాపాంచికమున దైనను, ధార్మికమున దైనను శక్తి, సామార్థ్యములను అనుగ్రహించమని అల్లాహ్‌ను యాచించు పరంపరను కేవలం పేదాల కదలికతో కాకుండా శుభములన్నియు ఆకాశము నుండే చేకూరునను గట్టి నమ్మకముతో కొనసాగించుము. నీవు చేయనారంభించు ప్రతి కార్యమునకు, ప్రతి కష్టనివారణకు ముందు ఎలాంటి యుక్తులు చేయకుండా ద్వారములను మూసివేసి దేవుని ఆస్థానములో మోకరిల్లి నాకు ఈ సమస్య ఎదురైనది, నీ అనుగ్రహముతో ఈ సమస్యకు పరిష్కారము చూపమని వేడుకున్నచో అప్పుడు పరిశుద్ద ఆత్మ నీకు సహాయము నందించును. మీ ఊహకందని మార్గములను అతడు మీపై తెరుచును. అప్పుడు నీవు సన్మార్గుడవని లిఖించబడును. మీ ప్రాణాలపై మీరు కనికరించుకొనుము. అల్లాహ్ తాలాతో పూర్తిగా అనుబంధమును తెంపుకొని, ఎల్లప్పుడు సాధనాలనే సర్వస్వమని నమ్ముకొని, శక్తిని ప్రసాదించమని అల్లాహ్ తాలాను అడుగుటకు చివరికి నోటితో ఇన్షా అల్లాహ్ అని పలుకని వారిని అనుసరించకుము. మీ యుక్తులన్నింటికి మూలము అల్లాహ్‌యేనని గ్రహించుటకు అల్లాహ్ తాలా మీ కన్నులను తెరుచుగాకా!. దూలము పడిపోయినచో వాసాలు ఇంటి కప్పును ఆపగలవా?. అలా ఎన్నడు జరుగదు. ఒక్కసారిగా కుప్పగా కూలిపోవును. అలాంటి సమయంలో ఎందరివో ప్రాణాలు పోవును. ఆ విధముగానే అల్లాహ్ సహాయసహకారములు లేనిదే మీ యుక్తులు పనిచేయవు. ఒకవేళ మీరతనిని సహాయము నార్జించనిచో, శక్తి ప్రసాదించమని అతనిని వేడుకొనుటను కొనసాగించనిచో మీరు సాఫల్యమును పొందలేరు. చివరికి ఎంతో విచారముతో మరణించెదరు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 21-23).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2017)

**" నమాజ్ స్థాపన "**
సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి
ఉపదేశాల వెలుగులో.

గౌరవశ్రోతలారా!. నమాజ్ ఇస్లాం ఐదు ప్రాథమిక సూత్రాలలో ఒక ముఖ్య సూత్రము. దీనిని గురించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: " **అస్సలాతు ఇమాదొద్దీన్** " అనగా! నమాజ్ ధర్మముల స్థంభము. ఇది ముసల్మాను స్త్రీ, పురుషులపై విధి గావించబడినది. ఇది దుష్కార్యముల నుండి కాపాడుతుంది. విశ్వాసి యొక్క మిరాజ్ ఇది. దైవ ప్రసన్నత, దైవ సామీప్యతకు మార్గం ఇది. ఐక్యత, సామూహికత మరియు సమానత్వానికి ప్రతీక ఇది. అన్ని స్థాయిలలో, స్థానాలలో ఉన్నతమైనది. ప్రళయ దినమున అన్నింటి కన్న ముందు దీని గురించే లెక్క చూడబడుతుంది. నమాజ్ ద్వారానే మానవాళికి ఆకాశ సంబంధం ఏర్పడుతుంది. ఇది సమస్త అభివృద్ధికి, ప్రగతికి మూలము, సోపానములు. ఈ నమాజ్ ద్వారనే ఇస్లాంలో వేల, లక్షల దైవ మిత్రులు, సత్పురుషులు, దైవభక్తులు, పుణ్యాత్ములుగా తీర్చిదిద్దబడ్డారు. సంక్షిప్తముగా చెప్పదలచినచో నమాజ్ ఆరాధనకు మూలము. ఇదే మానవ సృష్టి ఉద్దేశము.

కావున సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు తెల్పిరి: " నమాజ్ స్థాపనకు ప్రాముఖ్యత నివ్వుము. అల్లాహ్ తఆలా మానవ సృష్టి ఉద్దేశమే తన ఆరాధన అని తెల్పినాడు. మరియు ప్రతి రోజు ఐదు వేళలో నమాజ్ చదువాలని ఆజ్ఞాపించినాడు. పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆహదీస్‌లలో నమాజ్ సల్పుమని నొక్కి చెప్పడం జరిగింది. అంతేగాకా వాటిలో నమాజ్ లాభములను, శుభములను, ప్రాముఖ్యతను, విధులను గూర్చి కూడ వివరించబడ్డాయి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క నడవడిక కూడ నమాజ్ అవసరాన్ని తెల్పుతుంది. హదీసుల ప్రకారం వారు (స) చివరి క్షణంలో కూడ కేవలం నమాజ్ వైపే శ్రద్ధ చూపేవారని తెలుస్తుంది. సహబాలు కూడ వారి(స) కి సహకరిస్తూ మస్జిద్‌కు తీసుకవచ్చేవారు. అట్టి అనారోగ్యములోను వారు (స) నమాజ్‌లపై ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించలేదు. "

**(సందేశము: హుజూర్ అన్వర్ , సందర్భము: వార్షిక సభ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్, అక్టోబర్ 2007)**

గౌరవ శ్రోతలారా! ఖిలాఫత్ బాధ్యతలలో శిక్షణ, ఆత్మ సంస్కరణ ఒక ముఖ్యమైన, అనివార్య బాధ్యత. నమాజ్ శిక్షణ, ఆత్మ సంస్కరణల్లో ఒక ముఖ్య భూమికను పోషిస్తుంది. చాలా ముఖ్యమైనది. కావున సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ (అ) ఈ ముఖ్య ధార్మిక స్థంభ స్థిరత్వం, స్థాపనకై రాత్రింభవళ్ళు కృషి చేయుచున్నారు. వారి ఉపన్యాసాలు, ఉపదేశాల్లో నమాజ్ స్థాపనకు సంబంధిత సందేశం నిండి ఉన్నది. ఈ ఉపదేశాల ద్వారా జమాఅత్ సభ్యులు నమాజ్‌లు సల్పువారు కావలెననే హుజూర్ గారి మనో కాంక్ష వ్యక్తమవుచున్నది. నేటి దురాచారముల నుండి దూరం కావాలనే ఆకాంక్ష కన్పిస్తుంది. వారిట్లు తెల్పినారు. ఒకవేళ వర్తమాన ఖలీఫా ప్రేమాభిమానం, ప్రసన్నతను పొందాలంటే నమాజ్‌పై శాశ్వతముగా నిలబడుము. మరియు ఖిలాఫత్ ఆస్థానము నుండి లాభములను, శుభములను పొందాలంటే మస్జిద్‌లను జనావాసాలుగా తీర్చిదిద్దగలరు.

మరల హుజూర్ గారిట్లు తెల్పిరి: " నమాజ్‌లకు సంబంధించి మరొక విషయమును గుర్తు చేయదలచాను. ఖిలాఫత్‌తో ఆరాధనలకు చాలా దగ్గరి సంబంధములు గలవని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఆరాధన అనగా నమాజ్. విశ్వాసుల మనశ్శాంతి, ఖిలాఫత్ వాగ్దానం ఉన్నచోటనే మరొక సూక్తిలో అఖిముస్సలాత్ అనే ఆదేశము గలదు. కావున ధార్మిక ప్రశాంతత పొందాలంటే మరియు ఖిలాఫత్ వ్యవస్థలో వెలుగును పొందాలంటే నమాజ్ స్థాపన మొదటి నిబంధన. ఎందుకనగా అల్లాహ్ తఆలా అనుగ్రహాన్ని ఆకర్షించేది ఆరాధనలు, నమాజ్‌లు మాత్రమే. లేనిచో అల్లాహ్ తాలా ఇట్లు తెల్పినాడు. ఈ నా బహుమానం తరువాత మీరు నాకు కృతజ్ఞతలు చూపకుండా నమాజ్‌లు, ఆరాధనల పట్ల అశ్రద్ధ చూపినచో తిరస్కులవుతారు. మరియు కృతజ్ఞతకు బదులు కృతఘ్నత అవుతుంది. మరియు ఖిలాఫత్ వాగ్దానము తిరస్కులకు చెందదు. కేవలం విశ్వాసులకే చెందుతుంది. కావున నమాజ్‌ల పట్ల శ్రద్ధ చూపని ప్రతి ఒక్క వ్యక్తికి మీకు ఖిలాఫత్ వ్యవస్థ యొక్క ప్రయోజనం లభించదని ఇందులో ఒక హెచ్చరిక గలదు. ఒకవేళ ఖిలాఫత్‌తో ప్రయోజనం పొందాలంటే అల్లాహ్ తాలా యొక్క ఈ ఆజ్ఞను అనుసరించుము. **యాఅబుదూనని** అనగా నన్ను ఆరాధించండి. దీనిపై నడుచుకోవాలి. కావున ఖిలాఫత్ రూపంలో ఉన్న అల్లాహ్ తఆలా యొక్క బహుమానంతో నిజమైన ప్రయోజనం పొందుటకు మనం మన నమాజ్‌లను పూర్తిగా రక్షించుకోవాలని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవాలి.

**(ఖుత్బాఆతే మస్రూర్, సంపుటి 5, పుట 151).**

మరల ఇలా తెల్పిరి: అహ్మదియ్య ఖిలాఫత్ పటిష్టతకు ప్రతి అహ్మదీ తన నమాజ్‌ల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుట అనివార్యము. తద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాముతో ముడిపడి ఉన్న వాగ్దానం అనగా ప్రపంచములో అధికులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రింద ఏకం కావాలి. కావున ప్రతి అహ్మదీ తన మరియు తన వారసుల నమాజ్‌లను రక్షించుకోవాలని గుర్తుంచుకోవాలి. వీటితోనే మనం ప్రపంచం పై హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం పతాకం క్రింద ఏకమవటంను త్వరగా చూడగలము."

**(అల్ ఫజల్ ఇటర్నేషల్ 22-03-2013)**

గౌరవ శ్రోతలారా! ఖుర్ఆన్ కరీమ్ యొక్క ప్రతి ఆదేశము వివేకముతో కూడుకున్నది. **అఖిముస్సలాతు** అనగా నమాజ్‌ను స్థాపించమని ఆజ్ఞాపించి, ఇది దుష్కార్యముల నుండి మరియు అశ్లీలత నుండి రక్షించబడుతుంది ఇదే వీనిలోని వివేకము అని అల్లాహ్ తెల్పినాడు. మరల ఇలా ఆదేశించడమైనది. **ఇన్న స్వలాత తనహా అనిల్ ఫహ్షాయి వల్ మున్‌కరి** అనగా నమాజ్ మానవున్ని సమస్త దుష్కార్యముల నుండి నిలువరిస్తుది. ఈ సూక్తిని వివరిస్తూ సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తఆలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెల్పిరి.

"నమాజ్ దుష్కార్యముల నుండి నిలువరిస్తుందని అల్లాహ్ తెల్పినాడు. అంతకు ముందు అఖిముస్సలాతు నమాజ్‌ను పూర్తి షరతులతో సలుపమని ఆదేశించడమైనది. నమాజ్‌ను పూర్తి భక్తి శ్రద్ధలతో సలిపినప్పుడే అవి దుష్కార్యముల నుండి అశ్లీల విషయాల నుండి నిలవరించును. నమాజ్‌కు అనేక నియమములు గలవు. వజూ చేసుకోవడం, పవిత్రముగా పరిశుద్ధముగా ఉండడం, పురుషులు మస్జిద్‌కు వచ్చి నమాజ్ చేయడం అల్లాహ్ తఆలా ఆస్థానంలోకి పూర్తి స్వచ్ఛతతో రావడం... పూర్తి భక్తి శ్రద్ధలతో అల్లాహ్ తాలా కోసమే చేసిన నమాజ్ స్వీకరించబడుతుంది. అట్టి నమాజ్‌లే మనస్సును పరిశుభ్రం చేస్తాయి. అట్టి నమాజ్‌లే దుష్కార్యముల నుండి నిలువరించును. కావున ఇట్టి నమాజ్‌లు చేయుటకే అహ్మదీయులు కృషి చేయాలి. "

**(ఖుత్బాతే మస్రూర్ సంపుటి 6, పుట 177)**

(రాబోవు శీర్షికలో చదువగలరు)

# జుమా ప్రసంగము

ఒక సందర్భమున ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రాయుఖ్యతను తెలుపుచు ఇట్లనిరి. ఇందులో ఒక ఘడియ వచ్చును. అటువంటి ఘడియ ముస్లిమునకు లభించినచో, అప్పుడతడు నిలబడి నమాజ్ చదువుచున్నను, ఏ దుఆ చేసినను ఆమోదించబడును లేదా ఏదేని మంచిని, మేలును కోరినను అల్లాహ్ తఆలా అతనికి నొసంగును.

అనగా ఓ మా పోషకుడా! మా ముందున్న వారికి మా తరువాత వచ్చువారికి పండుగగా మాకు ఆకాశము నుండి (వరముల) పళ్ళెములు దింపుము. నీ వైపు నుండి అదొక గొప్ప సంకేతముగా నుండవలయును. మాకు ఆహారమును ప్రసాదించుము. ఆహారము నొసంగువారందరిలో నీవు ఉత్తముడవు. (మాయిదహ్:115)

అనగా ఓ నా పోషకుడా! నీవు నాకు నా తల్లిదండ్రులకు ప్రసాదించిన వరమునకు కృతజ్ఞత తెలుపుటకు నాకు శక్తినొసంగుము. నీవు ఇష్టపడు సత్కర్మలు చేయువానిగా చేయుము. నీవు నన్ను తన అనుగ్రహముతో తమ సత్కార్యములు చేయు దాసులలో చేర్చుకొనుము. (నమల్:20)

" అనగా ఓ నా ప్రభువా! నా ప్రవేశము సత్యముతో నుండునట్లు నన్ను ప్రవేశింపజేయుము. నా బయలుదేరుట సత్యముతో నుండునట్లు నన్ను వెడలనిమ్ము. తన సన్నిధి నుండి నా కొరకు బలవంతమైన సహాయకుడిని ప్రసాదింతుము." (బని ఇస్రాయిల్: 81)

అనగా " ఓ మా ప్రభువు! నీవు ప్రతి దానిని అనుగ్రహము, జ్ఞానముతో చుట్టి ఉన్నావు. కనుక పశ్చత్తాప పడి, క్షమాపణ యాచించుచు, నీ మార్గమును అనుసరించు వారిని క్షమించుము. వారిని నరకపు శిక్ష నుండి తప్పించుము. ఓ మా ప్రభువు! నీవు వారితో చేసిన వాగ్దానము ప్రకారము వారిని శాశ్వత స్వర్గములలో ప్రవేశింపజేయుము. వారి తండ్రి తాతలు, వారి సహచరులు, వారి సంతానములలో సత్కార్యములొనరించు వారిని కూడ. నిశ్చయముగా నీవే శక్తిమంతుడవు. వివేకవంతుడవు. వారిని పాపముల నుండి రక్షించుము. నీవు ఆనాడు పాపముల (ఫలితముల) నుండి ఎవడినైనా రక్షించినచో నిశ్చయముగా నీవు అతనిని అనుగ్రహించితివి. చాలా గొప్ప విజయమిదే." (మోమిన్ 8-10)

" ఓ నా ప్రభువు! నా జాతి నన్ను నిరాకరించినది. కనుక నా మధ్య వారి మధ్య స్పష్టమైన తీర్పు చేయుము. నన్ను విశ్వాసులలో నుండి, నాతో నున్న వారికి కూడ ముక్తిని ప్రసాదించుము."

(అష్షొఅరా: 118-119)

ఓ అల్లాహ్! నీవే నా సంరక్షకుడవు. నీవు తప్ప మరే ఆరాధ్యుడు లేడు. నీవే నన్ను పుట్టించావు. నేను నీ దాసున్ని. నేను నీ వాగ్దానములు, ప్రతిజ్ఞలపై నా శక్తి సామర్థ్యములున్నంత వరకు నడుచుకొందును. నేను నా కర్మల దుష్ప్రభావము నుండి నీ శరణు వేడుకొనుచున్నాను. నాపై కురిపించిన నీ అనుగ్రహములకు నేను నేను సాక్ష్యమిచ్చుచున్నాను. నా పాపములను కూడ ఒప్పుకొంటున్నాను. నన్ను క్షమించుము. నీవు తప్ప నా పాపములను క్షమించు వారెవరు లేరు.

అల్లాహ్ తఆలా అహ్మదీయ స్త్రీ, పురుషులందరికి పొదుపును పాటించు భాగ్యమును కలిగించుగాక! వారిని అన్ని రకాల నష్టముల నుండి రక్షించుగాక! వారికి స్థిరత్వం ప్రసాదించుగాక! జమాఅత్ వ్యవస్థ, ఖిలాఫత్ వ్యవస్థతో వారు సదా సంబంధము ఏర్పరచుకొని వుందురుగాక! జమాఅత్ వ్యవస్థకు కూడ ప్రజల హక్కును చెల్లించు భాగ్యమునిచ్చుగాకా!. పదవి దారులకు తమ బాధ్యతలను గుర్తించు భాగ్యమును ప్రసాదించుగాకా!. వాఖ్ఫీనే నౌ (జీవిత సమర్పితులకు) వారికి సమర్పిత స్ఫూర్తిని అర్థం చేసుకొని జమాఅత్‌కు సేవ చేయు భాగ్యమును కల్గించుగాకా!.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 15 జూన్ 2018 ( 15 ఎహ్సాన్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَہٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఒక సందర్భమున ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రాయుఖ్యతను తెలుపుచు ఇట్లనిరి. ఇందులో ఒక ఘడియ వచ్చును. అటువంటి ఘడియ ముస్లిమునకు లభించినచో, అప్పుడతడు నిలబడి నమాజ్ చదువుచున్నను, ఏ దుఆ చేసినను ఆమోదించబడును లేదా ఏదేని మంచిని, మేలును కోరినను అల్లాహ్ తఆలా అతనికి నొసంగును.

(సహి బుఖారి, కితాబుల్ జుమా, బాబ్ సఅతు అల్లతి ఫి యౌముల్ జుమఅతి, హదీస్ 935)

ఈ విషయమును వివరించుచు, జుమా యొక్క ఖుత్బా కూడ నమాజ్‌లో భాగమైనందున ఖుత్బా సమయములో కూడ ఆ ఘడియ వచ్చునని కొందరంటారు. ఏది ఏమైనప్పటికి జుమా రోజునకు ఒక ప్రాధాన్యత గలదు. అనివార్య కారణము తప్ప ప్రతి పురుషుడు, యువకుడు దానిని చదువుట తప్పనిసరని తెలుపబడెను.

(సునన్ అబూదావూద్, కితాబుస్వలాతు, బాబుల్ జుమా హదీస్ 1067)

నమాజ్‌లో ప్రతి ఒక్కరు తమ తమ ఆలోచన, ఆవసరము మేరకు దుఆ చేస్తారు. కొందరు నమాజ్ సల్పుతుంటారు. అయినా కూడ వారిలో దుఆ చేయాలనే ప్రత్యేకమైన ఆలోచన కలుగదు. కేవలం నమాజ్ చదువుతారు, పదములను ఉచ్చరిస్తారు, అంతటితోనే సరిపోతుందని భావిస్తుంటారు. అలాంటి వారికి దుఆ ప్రాముఖ్యత తెలియదు. అందుకే నేడు ఈ రమజాన్ చివరి జుమాలో కొన్ని దుఆలను చదవాలని నేను నిశ్చయించుకొంటిని. తద్వారా ప్రత్యేక భావన లేని వారికి కూడ దుఆ అంటే ఏమిటో కూడ తెలిసిపోతుంది. జమాఅత్ పరంగా కూడ మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో మన దుఆలను, వినతులను ప్రవేశపెట్టెదము. అనంతరం ఆ దుఆలన్ని ఆమోదించబడాలని నమాజ్‌లో కూడ దుఆ చేయగలరు. నేను తీసుకున్న ఈ దుఆలలో పవిత్ర ఖుర్‌ఆన్‌లో నుండి కొన్ని, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలలో నుండి కొన్ని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆలలో నుండి కూడ కొన్ని గలవు. కొన్ని తరచు చేయబడే దుఆలు కూడ వున్నాయి. కొన్ని పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలు లేదా మస్నూన్ దుఆలను చదువుతాను. గుర్తున్న వారు మనసులో చదవగలరు. నాతో పాటు మనసులో చదవగలిగేవారు నిస్సందేహముగా చదవవచ్చును. ప్రతి దుఆ తరువాత మనసులో ఆమీన్ అని కూడ అనగలరు. అల్లాహ్ తఆలా మన దుఆలను ఆమోదించుగాక!

سبحان اللہ وبحمدہ سبحان اللہ العظیم اللھم صل علی محمد وآل محمد۔

అన్నింటికన్న ముందు పవిత్ర ఖుర్‌ఆన్ దుఆలు.

رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ ○

అనగా ఓ మా పోషకుడా! మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములు ప్రసాదించుము. పరలోకము నుందు కూడ సౌభాగ్యములు

ప్రసాదించుము. మమ్ము నరకాగ్ని నుండి రక్షించుము.

(అల్ బఖరహ్:202)

رَبَّنَآ اَفۡرِغۡ عَلَيۡنَا صَبۡرًا وَّتَوَفَّنَا مُسۡلِمِيۡنَ

అనగా ఓ మా పోషకుడా! మాపై సహనమును కురిపించుము. విశ్వాసులుగా నున్నప్పుడు మాకు మరణము నిమ్ము. (అల్ ఆరాఫ్:127)

اَللّٰهُمَّ رَبَّنَآ اَنۡزِلۡ عَلَيۡنَا مَآئِدَةً مِّنَ السَّمَآءِ تَكُوۡنُ لَنَا عِيۡدًا لِّاَوَّلِنَا وَاٰخِرِنَا وَاٰيَةً مِّنۡكَ وَارۡزُقۡنَا وَاَنۡتَ خَيۡرُ الرّٰزِقِيۡنَ ○

అనగా ఓ మా పోషకుడా! మా ముందున్న వారికి మా తరువాత వచ్చువారికి పండుగగా మాకు ఆకాశము నుండి (వరముల) పళ్ళెములు దింపుము. నీ వైపు నుండి అదొక గొప్ప సంకేతముగా నుండవలయును. మాకు ఆహారమును ప్రసాదించుము. ఆహారము నొసంగువారందరిలో నీవు ఉత్తముడవు. (మాయిదహ్:115)

رَبَّنَآ اِنَّنَا سَمِعۡنَا مُنَادِيًا يُّنَادِيۡ لِلۡاِيۡمَانِ اَنۡ اٰمِنُوۡا بِرَبِّكُمۡ فَاٰمَنَّا ۖ

رَبَّنَا فَاغۡفِرۡ لَنَا ذُنُوۡبَنَا وَكَفِّرۡ عَنَّا سَيِّاٰتِنَا وَتَوَفَّنَا مَعَ الۡاَبۡرَارِ

అనగా ఓ మా పోషకుడా! ఒక సాటింపు చేయు వాని సాటింపును మేము నిశ్చయముగా వినివుంటిమి. అతడు తన పోషకున్ని విశ్వసించుము, అని సాటింపు చేయుచుండెను. కనుక మేము విశ్వసించితిమి. అనగా ఓ మా పోషకుడా! మా పాపములను క్షమించుము. మేము చేసిన ద్వేషములను తుడిచి వేయుము. మమ్ము ధర్మాత్ములుగా మరణమునిమ్ము.

(ఆలె ఇమ్రాన్:194)

رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنۡزَلۡتَ وَاتَّبَعۡنَا الرَّسُوۡلَ فَاكۡتُبۡنَا مَعَ الشّٰهِدِيۡنَ

అనగా ఓ మా పోషకుడా! నీవు పంపిన దానిని (సందేశమును) మేము విశ్వసించితిమి. మేము ఈ ప్రవక్తను అనుసరించితిమి. కనుక మమ్ములను సాక్షులలో వ్రాసుకొనుము.

(ఆలె ఇమ్రాన్:54)

رَبَّنَا لَا تُزِغۡ قُلُوۡبَنَا بَعۡدَ اِذۡ هَدَيۡتَنَا وَهَبۡ لَنَا مِنۡ لَّدُنۡكَ رَحۡمَةً ۚ اِنَّكَ اَنۡتَ الۡوَهَّابُ

అనగా ఓ మా పోషకుడా! నీ ఉపదేశము మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదించుము. నిశ్చయముగా నీవే వరప్రదాతవు.

(ఆలె ఇమ్రాన్:9)

رَبِّ هَبۡ لِيۡ مِنۡ لَّدُنۡكَ ذُرِّيَّةً طَيِّبَةً ۚ اِنَّكَ سَمِيۡعُ الدُّعَآءِ

అనగా ఓ నా పోషకుడా! నాకు పవిత్రమైన సంతానమును ప్రసాదించుము. నిశ్చయముగా నీవు ప్రార్థనలను అంగీకరించువాడవు.

(ఆలె ఇమ్రాన్:39)

رَبَّنَا هَبۡ لَنَا مِنۡ اَزۡوَاجِنَا وَذُرِّيّٰتِنَا قُرَّةَ اَعۡيُنٍ وَّاجۡعَلۡنَا لِلۡمُتَّقِيۡنَ اِمَامًا

అనగా ఓ మా పోషకుడా! మాకు మా జీవిత సహచరుల నుండి, మా సంతానము నుండి మా కళ్ళకు చల్లదనమును ప్రసాదించుము. మాకు నిష్ఠాపరులకు మార్గదర్శకులుగా (ఇమామ్) చేయుము. (అల్ ఫుర్ఖాన్:75)

رَبِّ اَوۡزِعۡنِيۡۤ اَنۡ اَشۡكُرَ نِعۡمَتَكَ الَّتِيۡۤ اَنۡعَمۡتَ عَلَيَّ وَعَلٰى وَالِدَيَّ وَاَنۡ اَعۡمَلَ

صَالِحًا تَرۡضٰىهُ وَاَصۡلِحۡ لِيۡ فِيۡ ذُرِّيَّتِيۡ ۚ اِنِّيۡ تُبۡتُ اِلَيۡكَ وَاِنِّيۡ مِنَ الۡمُسۡلِمِيۡنَ ○

అనగా ఓ నా పోషకుడా! నాకు, నా తల్లిదండ్రులకు నీవు ప్రసాదించిన బహుమతులకు కృతజ్ఞత తెలువువానిగా, నీవు రాజీపడు సత్కార్యములొనరించు వానిగా నన్ను అనుగ్రహించుము. నా కొరకు నా సంతతిని కూడ సంస్కరించుము. నిశ్చయముగా నేను నీ వైపునకే మొకరిల్లువాడను. నిస్సందేహముగా నేను విధేయులలోని వాడను.

(అహ్ఖాఫ్:16)

رَبِّ هَبۡ لِيۡ مِنَ الصّٰلِحِيۡنَ

అనగా ఓ నా పోషకుడా! నాకు సజ్జనుల నుండి (వారసుడిని) ప్రసాదించుము. (అస్సాఫ్ఫాత్:101)

رَبِّ اِنِّيۡ لِمَآ اَنۡزَلۡتَ اِلَيَّ مِنۡ خَيۡرٍ فَقِيۡرٌ

అనగా ఓ నా పోషకుడా! నిశ్చయముగా నీవు నా వైపు పంపు ప్రతి మంచికి నేను యాచకుడిని. (ఖసస్:25)

رَبِّ اَوۡزِعۡنِيۡۤ اَنۡ اَشۡكُرَ نِعۡمَتَكَ الَّتِيۡۤ اَنۡعَمۡتَ عَلَيَّ وَعَلٰى وَالِدَيَّ وَاَنۡ اَعۡمَلَ

صَالِحًا تَرۡضٰىهُ وَاَدۡخِلۡنِيۡ بِرَحۡمَتِكَ فِيۡ عِبَادِكَ الصّٰلِحِيۡنَ ○

అనగా ఓ నా పోషకుడా! నీవు నాకు నా తల్లిదండ్రులకు ప్రసాదించిన వరమునకు కృతజ్ఞత తెలుపుటకు నాకు శక్తినొసంగుము. నీవు ఇష్టపడు సత్కర్మలు చేయువానిగా చేయుము. నీవు నన్ను తన అనుగ్రహముతో తమ సత్కార్యములు చేయు దాసులలో చేర్చుకొనుము. (నమల్:20)

رَبِّ اَعُوۡذُ بِكَ مِنۡ هَمَزٰتِ الشَّيٰطِيۡنِ ○ وَاَعُوۡذُ بِكَ رَبِّ اَنۡ يَّحۡضُرُوۡنِ ○

అనగా నీవు ఇట్లనుము " ఓ నా ప్రభువు! షైతానుల దుశ్శంకముల నుండి శరణమాచించెదను. ఓ నా ప్రభువా! వారు నా దరి దాపులలో కూడ రాకూడదని నేను నీతో శరణమడుగుదును. "

(అల్ మోమినూన్:98-99)

رَبِّ زِدۡنِيۡ عِلۡمًا అనగా ఓ నా పోషకుడా! నా జ్ఞానమును పెంచుము.

(తాహా:115)

رَبِّ اشۡرَحۡ لِيۡ صَدۡرِيۡ ۔ رَبِّ اشۡرَحۡ لِيۡ صَدۡرِيۡ ۔ وَاحۡلُلۡ عُقۡدَةً مِّنۡ لِّسَانِيۡ ۔ وَاحۡلُلۡ عُقۡدَةً مِّنۡ لِّسَانِيۡ ۔

అనగా ఓ నా పోషకుడా! నా ఎదను నా కొరకు తెరచి వేయుము. నా కార్యము నాకు సులభతరమొ నర్చుము. నా నాలుక ముడిని విప్పి వేయుము. వారు నా మాట అర్థము చేసుకొనుటకు. (తాహా:26-29)

رَبَّنَآ اٰتِنَا مِنۡ لَّدُنۡكَ رَحۡمَةً وَّهَيِّئۡ لَنَا مِنۡ اَمۡرِنَا رَشَدًا

అనగా ఓ మా పోషకుడా! మాకు తన సన్నిధి నుండి అనుగ్రహమును ప్రసాదించుము. మా విషయములో మాకు మార్గదర్శనము చేయుము. (కహ్ఫ్:11)

رَبِّ اَدۡخِلۡنِيۡ مُدۡخَلَ صِدۡقٍ وَّاَخۡرِجۡنِيۡ مُخۡرَجَ صِدۡقٍ وَّاجۡعَلۡ لِّيۡ مِنۡ لَّدُنۡكَ سُلۡطٰنًا نَّصِيۡرًا ○

" అనగా ఓ నా ప్రభువా! నా ప్రవేశము సత్యముతో నుండునట్లు నన్ను ప్రవేశింపజేయుము. నా బయలుదేరుట సత్యముతో నుండునట్లు నన్ను వెడలనిమ్ము. తన సన్నిధి నుండి నా కొరకు బలవంతమైన సహాయకుడిని ప్రసాదింతుము." (బని ఇస్రాయిల్: 81)

رَّبِّ ارۡحَمۡهُمَا كَمَا رَبَّيٰنِيۡ صَغِيۡرًا

అనగా ఓ నా పోషకుడా! వీరిరువురు బాల్యములో నన్ను పోషించి విద్యాబుద్ధులు నేర్పునట్లు, వీరిరువురిని అనుగ్రహించుము.

(బనీ ఇస్రాయిల్:25)

وَاجۡعَلۡ لِّيۡ لِسَانَ صِدۡقٍ فِي الۡاٰخِرِيۡنَ ○ وَاجۡعَلۡنِيۡ مِنۡ وَّرَثَةِ جَنَّةِ النَّعِيۡمِ ○

وَاغۡفِرۡ لِاَبِيۡۤ اِنَّهٗ كَانَ مِنَ الضَّآلِّيۡنَ ○

అనగా "ఓ నా ప్రభువు! నాకు వివేకమును ప్రసదించుము. నన్ను సత్పురుషులలో చేర్చుము. అంతములో వచ్చు వారిలో సత్యమాడు నాలుకను నా కొరకు భాగ్యముగా చేయుము. వరముల గల స్వర్గమునకు నన్ను వారసులలోని వానిగా చేయుము. "

(షొఅరా: 84-86)

رَبِّ اِنِّيۡ ظَلَمۡتُ نَفۡسِيۡ فَاغۡفِرۡ لِيۡ

అనగా ఓ నా పోషకుడా! నిశ్చయముగా నేను నా ప్రాణమునకు అన్యాయము చేసితిని. కనుక నన్ను క్షమించుము. (ఖసస్:17)

رَبَّنَآ اَتۡمِمۡ لَنَا نُوۡرَنَا وَاغۡفِرۡ لَنَا ۚ اِنَّكَ عَلٰى كُلِّ شَيۡءٍ قَدِيۡرٌ

అనగా ఓ మా పోషకుడా! మా కొరకు మా జ్యోతిని పూర్తి చేయుము. మమ్ములను క్షమించుము. నిశ్చయముగా నీవు కోరు ప్రతి దానిపై సదా సర్వాధికారము గలవాడవు. (తహ్రీమ్:9)

رَبَّنَآ اٰمَنَّا فَاغۡفِرۡ لَنَا وَارۡحَمۡنَا وَاَنۡتَ خَيۡرُ الرّٰحِمِيۡنَ ○

అనగా " ఓ మా ప్రభువు! మేము విశ్వాసము నవలంభించితిమి, కనుక మమ్ములను క్షమించుము. మమ్ములను అనుగ్రహించుము. అనుగ్రహించు వారందరిలో నీవు ఉత్తముడవు."

(అల్ మోమినూన్ :110)

رَبَّنَا ظَلَمۡنَآ اَنۡفُسَنَا ٜ وَاِنۡ لَّمۡ تَغۡفِرۡ لَنَا وَتَرۡحَمۡنَا لَنَكُوۡنَنَّ مِنَ الۡخٰسِرِيۡنَ ○

అనగా "ఓ మా ప్రభువు! మేము మా ప్రాణాలకు అన్యాయము చేసితిమి. నీవు మమ్ములను క్షమించనిచో, మమ్ము అనుగ్రహించనిచో నిశ్చయముగా మేము నష్టపడిన వారిలో అయిపోవుదుము," (ఆరాఫ్: 24)

رَبَّنَا لَا تَجْعَلْنَا مَعَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ۝

అనగా "ఓ మా ప్రభువా! మమ్ములను అన్యాయులలో వారిని చేయకుము." (ఆరాఫ్: 48)

رَبِّ لَا تَذَرْنِيْ فَرْدًا وَّاَنْتَ خَيْرُ الْوٰرِثِيْنَ ۝

అనగా " ఓ మా ప్రభువా! నన్ను ఒంటరిగా విడవకుము. నీవు వారసులందరిలో ఉత్తముడవు." (అన్బియా: 90)

رَبِّ اِمَّا تُرِيَنِّيْ مَا يُوْعَدُوْنَ ۝ رَبِّ فَلَا تَجْعَلْنِيْ فِي الْقَوْمِ الظّٰلِمِيْنَ ۝

అనగా " ఓ మా ప్రభువు! వారిని భయపెట్టు దానిని నీవునాకు చూపించుము. ఓ మా ప్రభువు! నన్ను అన్యాయ జాతిలోని వానిగా చేయకుము." (అల్ మోమినూన్: 94,95)

رَبَّنَا وَسِعْتَ كُلَّ شَيْءٍ رَّحْمَةً وَّعِلْمًا فَاغْفِرْ لِلَّذِيْنَ تَابُوْا وَاتَّبَعُوْا سَبِيْلَكَ وَقِهِمْ عَذَابَ الْجَحِيْمِ ۝
رَبَّنَا وَاَدْخِلْهُمْ جَنّٰتِ عَدْنِ ِالَّتِيْ وَعَدْتَّهُمْ وَمَنْ صَلَحَ مِنْ اٰبَآئِهِمْ وَاَزْوَاجِهِمْ وَذُرِّيّٰتِهِمْ اِنَّكَ اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝
وَقِهِمُ السَّيِّاٰتِ وَمَنْ تَقِ السَّيِّاٰتِ يَوْمَئِذٍ فَقَدْ رَحِمْتَهٗ وَذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ۝

అనగా " ఓ మా ప్రభువు! నీవు ప్రతి దానిని అనుగ్రహము, జ్ఞానముతో చుట్టి ఉన్నావు. కనుక పశ్చత్తాప పడి, క్షమాపణ యాచించుచు, నీ మార్గమును అనుసరించు వారిని క్షమించుము. వారిని నరకపు శిక్ష నుండి తప్పించుము. ఓ మా ప్రభువు! నీవు వారితో చేసిన వాగ్దానము ప్రకారము వారిని శాశ్వత స్వర్గములలో ప్రవేశింపజేయుము. వారి తండ్రి తాతలు, వారి సహచరులు, వారి సంతానములలో సత్కార్యములొనరించు వారిని కూడ. నిశ్చయముగా నీవే శక్తిమంతుడవు. వివేకవంతుడవు. వారిని పాపముల నుండి రక్షించుము. నీవు ఆనాడు పాపముల (ఫలితముల) నుండి ఎవడినైనా రక్షించినచో నిశ్చయముగా నీవు అతనిని అనుగ్రహించితివి. చాలా గొప్ప విజయమిదే." (మోమిన్ 8-10)

رَبَّنَا اغْفِرْ لَنَا وَلِاِخْوَانِنَا الَّذِيْنَ سَبَقُوْنَا بِالْاِيْمَانِ
وَلَا تَجْعَلْ فِيْ قُلُوْبِنَا غِلًّا لِّلَّذِيْنَ اٰمَنُوْا رَبَّنَآ اِنَّكَ رَءُوْفٌ رَّحِيْمٌ ۝

అనగా " ఓ మా ప్రభువు! మమ్ములను, విశ్వాసములో మా కంటే అగ్రగామిగా నున్న మా సోదరులను కూడ క్షమించుము. మా హృదయములలో విశ్వసించిన వారి కొరకు ఎట్టి కపటము లేకుండా చేయుము. ఓ మా ప్రభువు! నిశ్చయముగా నీవు అపార దయామయుడవు. పరమ కారుణ్య మూర్తివి." (హషర్:11)

رَبِّ اغْفِرْ لِيْ وَلِوَالِدَيَّ وَلِمَنْ دَخَلَ بَيْتِيَ مُؤْمِنًا وَّلِلْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ وَلَا تَزِدِ الظّٰلِمِيْنَ اِلَّا تَبَارًا ۝

అనగా "ఓ మా ప్రభువు! నన్ను క్షమించుము. నా తల్లి దండ్రులను, విశ్వాసునిగా నా గృహము నందు ప్రవేశించిన వానిని కూడ. విశ్వాస పురుషులనందరిని, విశ్వాస స్త్రీలందరిని. అన్యాయవర్తులకు నీవు నాశనములో తప్ప మరే దానిలో పెంచకుము." (నూహ్:29)

رَبَّنَا وَاٰتِنَا مَا وَعَدْتَّنَا عَلٰى رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ الْقِيٰمَةِ اِنَّكَ لَا تُخْلِفُ الْمِيْعَادَ ۝

అనగా "ఓ మా ప్రభువు! నీ ప్రవక్తల ద్వారా నీవు మా కొరకు చేసిన వాగ్దానమును ప్రసాదించుము. ధర్మ నిర్ణయ దినమున మాకు అవమానమును కలిగింపకుము. నిశ్చయముగా నీవు నీ వాగ్దానమును భంగము చేయవు." (ఆలే ఇమ్రాన్ :195)

اَنْتَ وَلِيُّنَا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَاَنْتَ خَيْرُ الْغٰفِرِيْنَ ۝

అనగా " నీవే మా సంరక్షకుడవు. కనుక మమ్ములను క్షమించుము. మమ్ములను అనుగ్రహించుము. నీవు క్షమించు వారందరిలో ఉత్తముడవు." (అల్ ఆరాఫ్: 156)

رَبَّنَا اصْرِفْ عَنَّا عَذَابَ جَهَنَّمَ اِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا ۝

అనగా "ఓ మా ప్రభువు! నరకపు శిక్ష నుండి మమ్ము తప్పించుము. నిశ్చయముగా దాని శిక్ష అంటుకొను నటువంటిది." ( అల్ ఫుర్ఖాన్: 66)

رَبَّنَآ اِنَّنَآ اٰمَنَّا فَاغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَقِنَا عَذَابَ النَّارِ ۝

అనగా " ఓ మా ప్రభువు! నిశ్చయముగా మేము విశ్వసించితిమి. కనుక మమ్ములను క్షమించుము. మా పాపములను మన్నింపుము. మమ్ములను నరకాగ్ని శిక్ష నుండి రక్షించుము." (ఆలే ఇమ్రాన్ :17)

رَبِّ اجْعَلْنِيْ مُقِيْمَ الصَّلٰوةِ وَمِنْ ذُرِّيَّتِيْ رَبَّنَا وَتَقَبَّلْ دُعَآءِ ۝
رَبَّنَا اغْفِرْ لِيْ وَلِوَالِدَيَّ وَلِلْمُؤْمِنِيْنَ يَوْمَ يَقُوْمُ الْحِسَابُ ۝

అనగా ఓ నా పోషకుడా! నా సంతానమును కూడ ప్రార్థన (నమాజ్) ను స్థిరపరచు వారిగా చేయుము. ఓ మా పోషకుడా! నా ప్రార్థనను స్వీకరించుము. ఓ మా పోషకుడా! నన్ను, నా తల్లిదండ్రులను విశ్వాసులను కూడ గణన దినమున అనుగ్రహించుము. (ఇబ్రాహీమ్:41,42)

رَبِّ نَجِّنِيْ وَاَهْلِيْ مِمَّا يَعْمَلُوْنَ ۝

అనగా " ఓ మా ప్రభువు! నన్ను నా కుటుంబమును వారు చేయుచుండిన దాని నుండి విముక్తి ప్రసాదించుము." (అష్షొఅరా:170)

رَبِّ اِنَّ قَوْمِيْ كَذَّبُوْنِ ۝ فَافْتَحْ بَيْنِيْ وَبَيْنَهُمْ فَتْحًا وَّنَجِّنِيْ وَمَنْ مَّعِيَ مِنَ الْمُؤْمِنِيْنَ

అనగా " ఓ నా ప్రభువు! నా జాతి నన్ను నిరాకరించినది. కనుక నా మధ్య వారి మధ్య స్పష్టమైన తీర్పు చేయుము. నన్ను విశ్వాసులలో నుండి, నాతో నున్న వారికి కూడ ముక్తిని ప్రసాదించుము."
(అష్షొఅరా: 118-119)

رَبِّ انْصُرْنِيْ عَلَى الْقَوْمِ الْمُفْسِدِيْنَ ۝

అనగా " ఓ నా ప్రభువు! ఉపద్రవము లేపు ఈ జాతికి విరుద్ధముగా నాకు సహాయము చేయుము." (అన్కబూత్: 31)

اَنِّيْ مَغْلُوْبٌ فَانْتَصِرْ ۝

అనగా ''నిశ్చయముగా నేను ఓడితిని. కనుక నాకు సహాయపడుము." ( ఖమర్: 11)

رَبَّنَا لَا تُؤَاخِذْنَآ اِنْ نَّسِيْنَآ اَوْ اَخْطَاْنَا رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَآ اِصْرًا
كَمَا حَمَلْتَهٗ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِنَا رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهٖ وَاعْفُ عَنَّا
وَاغْفِرْ لَنَا وَارْحَمْنَا اَنْتَ مَوْلٰنَا فَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ ۝

అనగా "ఓ మా ప్రభువు! మేము మరచిపోయినను, తప్పు చేసినను మమ్ములను శిక్షింపకుము. ఓ మా ప్రభువు! మాకంటే పూర్వమున్న వారిపై ( వారి పాప ఫలితముగా) మోపిన భారమును మాపై మోపకుము. ఓ మా ప్రభువు! మేము మోయలేని భారమును మాపై వేయకుము. మా పాపములను క్షమించుము. మాకు క్షమాభిక్ష ప్రసాదించుము. మమ్ము అనుగ్రహించుము. నీవే మాకు యజమానివి. అవిశ్వాస జాతి వ్యతిరేకముగా మాకు సహాయమందించుము. " (బఖ్రహ్: 287)

رَبَّنَآ اَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَّثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ

అనగా ఓ మా పోషకుడా! మాపై సర్వ క్షమాశక్తిని వర్షించుము. యుద్ధ రంగమున మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులకు వ్యతిరేకముగా మాకు సహాయమందించుము.
(అల్ బఖరహ్:251)

رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِيْٓ اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ

అనగా ఓ మా పోషకుడా! మా పాపములను క్షమించుము. హద్దులు మీరిన మా నడవడిని క్షమించుము. అవిశ్వాసులకు ఎదురొడ్డి ధృడముగా నిలుచుటకు మాకు సహాయపడుము. (ఆలె ఇమ్రాన్:148)

رَبَّنَا افْتَحْ بَيْنَنَا وَبَيْنَ قَوْمِنَا بِالْحَقِّ وَاَنْتَ خَيْرُ الْفٰتِحِيْنَ ۝

అనగా " ఓ మా ప్రభువు! మాకు మాజాతికి మధ్య సత్యముతో న్యాయము చేయుము. నీవు న్యాయము చేయు వారందరిలో ఉత్తముడవు." (ఆరాఫ్: 90)

رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ۔ وَنَجِّنَا بِرَحْمَتِكَ مِنَ الْقَوْمِ الْكٰفِرِيْنَ

అనగా ఓ మా పోషకుడా! అన్యాయుల కొరకు మమ్ము పరీక్షలో పడవేయకుము. (యూనుస్: 86,87)

رَبِّ انْصُرْنِیْ بِمَا كَذَّبُوْنِ

అనగా ఓ నా పోషకుడా! నాకు సహాయపడుము. ఎందుకనగా వీరు నన్ను నిరాకరించిరి. (అల్ ముమినూన్:27)

رَبِّ ابْنِ لِیْ عِنْدَكَ بَيْتًا فِی الْجَنَّةِ وَنَجِّنِیْ مِنْ فِرْعَوْنَ وَعَمَلِهٖ وَنَجِّنِیْ مِنَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ○

అనగా " ఓ మా ప్రభువు! నా కొరకు నీ సన్నిధిలో స్వర్గము నందు ఒక గృహమును కట్టుము. నన్ను ఫిర్‌ఔన్ నుండి అతని కర్మల నుండి రక్షించుము. ఈ అన్యాయవర్తుల నుండి నాకు విముక్తి ప్రసాదించుము. " (తహ్రీమ్: 12)

ఇప్పుడు కొన్ని దుఆలు హదీసుల నుండి గలవు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆలను నేర్పించిరి.

ఓ అల్లాహ్! నా తప్పులను క్షమించుము. నా విషయములన్నిటిలో నా అజ్ఞానము, మూర్ఖత్వము, నా దౌర్జన్యము, దుష్కార్యములలో నుండి నన్ను రక్షించుము. నా కంటే ఎక్కువ నీకు తెలిసిన ప్రతి నష్టము, లోపము నుండి నన్ను రక్షించుము. ఓ అల్లాహ్! నా పాపములను క్షమించుము. తెలిసి, తెలియక, హాస్యము కొరకు చేసిన నా తప్పులను కూడ క్షమించుము. ఇవన్ని నాలో వున్నాయి. నాతో సంభవించిన తప్పులు, ఇంకా సంభవించని తప్పులు, రహస్యముగా సంభవించిన తప్పులు, బహిరంగంగా సంభవించిన తప్పులను క్షమించుము. నీవే ముందుకు పంపువాడవు, నీవే వెనక్కి పంపువాడవు. ప్రతి విషయముల సర్వాధికారము గల వాడవు నీవే. వారి మరో దుఆ ఇట్లు గలదు.

(సహి బుఖారి, కితాబు ద్దావత్, బాబ్ ఖౌలన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం......హదీస్ 6398)

اللھم لک اسلمت وعلیک توکلت وبک امنت والیک انبت
وبک خاصمت والیک حاکمت فاغفرلی ما قدمت وما اخرت
وما اسررت وما اعلنت انت المقدم وانت المؤخر لا الہ الا انت۔

ఓ అల్లాహ్! నన్ను నేను నీకు అప్పగించుకుంటున్నాను. నిన్నే నమ్ముతాను. నిన్నే విశ్వసించుతాను. నీ వైపే మోకరిల్లుతాను. నీ సహాయముతోనే ప్రత్యర్థితో చర్చించెదను. నీ ఆస్థానములోనే నా వాజ్యము వేయుచున్నాను. నీవు నా గత, భవిష్య, బాహ్యాంతర పాపములన్నిటిని క్షమించుము. నీవే మొదలు, నీవే చివర వున్నావు. నీవు తప్ప మరెవ్వరు ఆరాధనకర్హుడు కాడు.

(సహి బుఖారి, కితాబు ద్దావత్, బాబ్ అద్దుఆ ......హదీస్ 6317)

اللھم انت ربی لا الہ الا انت خلقتنی وانا عبدک وانا علی عھدک
ووعدک ما استطعت اعوذبک من شر ما صنعت ابوء لک
بنعمتک علی وابوء لک بذنبی فاغفرلی فانہ لا یغفر الذنوب الا انت۔

ఓ అల్లాహ్! నీవే నా సంరక్షకుడవు. నీవు తప్ప మరే ఆరాధ్యుడు లేడు. నీవే నన్ను పుట్టించావు. నేను నీ దాసున్ని. నేను నీ వాగ్దానములు, ప్రతిజ్ఞలపై నా శక్తి సామర్థ్యములున్నంత వరకు నడుచుకొందును. నేను నా కర్మల దుష్ప్రభావము నుండి నీ శరణు వేడుకొనుచున్నాను. నాపై కురిపించిన నీ అనుగ్రహములకు నేను నేను సాక్ష్యమిచ్చుచున్నాను. నా పాపములను కూడ ఒప్పుకొంటున్నాను. నన్ను క్షమించుము. నీవు తప్ప నా పాపములను క్షమించు వారెవరు లేరు. (సహి బుఖారి, కితాబుద్దావత్, బాబ్ అఫ్జల్ ఇస్తెగ్ఫార్ హదీస్....6306)

اللھم انی اعوذبک من قلب لا یخشع ومن دعاء لا یسمع
ومن نفس لا تشبع ومن علم لا ینفع اعوذبک من ھولاء الاربع۔

అనగా నా ఓ అల్లాహ్! నిరాడంబరత, వినమ్రత లేని హృదయముతో నేను నీ శరణము యాచించుచున్నాను. ఆమోదించబడని దుఆతో కూడ నీ శరణము యాచించుచున్నాను. ఎన్నడు తృప్తిపడని మనసుతో కూడ నీ శరణము యాచించుచున్నాను. ప్రయోజనము కలిగించని విద్యతో కూడ నీ శరణము యాచించుచున్నాను. ఈ నాలుగు విషయముల నుండి నీ శరణము యాచించుచున్నాను.

(సునన్ తిర్మిజి, అబువాబు ద్దావత్, బాబ్ కిస్సతు తాలిముద్దుఅ.... హదీస్ 3482)

یا مقلب القلوب ثبت قلبی علی دینک۔

అనగా ఓ హృదయములను మలుపువాడా! నా హృదయమును నీ ధర్మముపై నిలిచేటట్లు చేయుము.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ ఖదర్, బాబ్ మాజాఅ ఇన్నల్ ఖులూబ్ బైనల్ అస్బి. హదీస్.....2140)

اللھم انی اسئلک الھدی والتقی والعفاف والغناء۔

ఓ నా అల్లాహ్! నేను నీతో మార్గదర్శనము, ధర్మము, పవిత్రత, ధన మనస్సును యాచించుచున్నాను.

(సునన్ తిర్మిజి, అబువాబు ద్దావత్, బాబ్ కిస్సతు తాలిముద్దుఅ.... హదీస్ 3489)

اللھم انا نجعلک فی نحورھم ونعوذبک من شرورھم۔

ఓ నా అల్లాహ్! మేము నిన్ను వారి యదలలో వుంచుతాము. అనగా నీ భయము వారి యదలలో పూరించుగాక! వారి ద్వారా కలిగే నష్టము నుండి మేము నీ శరణము యాచించుచున్నాము.

(సునన్ అబూదావూద్, కితాబుల్ వితర్, బాబ్ మా యకూల్ ర్రజులు ఇజా అఖాఫు ఖౌమన్... హదీస్ 1537)

اللھم انی اسئلک حبک وحب من یحبک والعمل الذی یبلغنی
حبک اللھم اجعل حبک احب الی من نفسی واھلی ومن الماء البارد۔

ఓ నా అల్లాహ్! నేను నీతో నీ శరణము, నిన్ను ప్రేమించేవారి ప్రేమను, నీ ప్రేమ వరకు చేర్చు పనిని యాచించుచున్నాను. ఓ నా అల్లాహ్! నా ప్రాణము, నా కుటుంబము, చల్లటి తియ్యని నీరు కంటే ఎక్కువ నీ ప్రేమ నాకు ప్రియమైనది, మంచిగా కనిపించేటట్లు చేయుము.

(సునన్ తిర్మిజి, అబువాబు ద్దావత్, బాబ్ కిస్సతు తాలిముద్దుఅ.... హదీస్ 3490)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఇదొక పెద్ద దుఆ. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ చదువుచుండగా వారు విన్నారు. " ఓ అల్లాహ్! నేను నీ ప్రత్యేకమైన కరుణను కోరుకుంటున్నాను. దాని ద్వారా నీవు నా హృదయానికి మార్గదర్శనము చూపుము. నా పనులను చక్కదిద్దుము. నా చెడుపోవుచున్న పనులను కూడ పూర్తి చేయుము. నా నుండి వేరు అయినా వారిని నాతో కలుపుము. నాతో సంబంధములు కొనసాగించు వారికి గౌరవములు కల్పించుము. నీవు నీ కరుణ ద్వారా నా కర్మలను సత్కార్యములుగా మార్చుము. నేను ప్రేమించే వాటి, నాకు లభించే వాటి మంచి చెడులను గూర్చి నాకు సువార్తవాణి ద్వారా సన్మార్గము, మార్గదర్శనము చేయుము. అన్ని చెడుల నుండి నన్ను కాపాడునట్టి కరుణను ప్రసాదించుము. ఓ అల్లాహ్! తరువాత కాలంలో అవిశ్వాసము వైపునకు మరలనంత శాశ్వత విశ్వాసమును, వివేకమును నాకు అనుగ్రహించుము. ఈ ఇహపరలోకములో నీ అద్భుతములను పొందు భాగ్యము లభించునట్టి కరుణను నాకు అనుగ్రహించుము. ఓ అల్లాహ్! నేను అన్ని తీర్మాణాలలో నా సఫలతను కోరుకుంటున్నాను. అమరుల ఆతిథ్యంను, అదృష్టవంతుల జీవితమును, శత్రువులపై విజయమును, ఆధిపత్యమును అందించుమని వేడుకుంటున్నాను. ఓ మిత్రుడా! నేను నా అవసరమును తెలుపుటకు నీ ఆస్థానములో ఉపస్థితుడినైనాను. ఒకవేళ నా ఆలోచన సరైనది కానిచో, నా ఉపాయం బలహీనమైనను నేను నీ కరుణనే కోరుకుంటున్నాను. కావున సమస్యలన్నింటిని పరిష్కరించు ఓ పరిష్కారకుడా! ఓ మనశ్శాంతి చేకూర్చు వాడా! ఉప్పొంగు సముద్రము నుండి నీవు మానవులను రక్షించినట్లే నన్ను కూడ నరకాగ్ని శిక్ష నుండి కాపాడుము. వినాశనపు అలజడుల నుండి, సమాధి ఉపద్రవము నుండి నాకు శరణమివ్వుము. ఓ నా స్నేహితుడా! ఏ దుఆ నాలో ఉద్భవించలేదో, ఏ విషయములో నేను నిన్ను

సలహాలను అడుగలేదో, నేను సంకల్పించుకోలేని ఉత్తమమును, శ్రేయస్సును ఒకవేళ నీవు నీ ప్రాణకోటిలో ఎవరికైన అనుగ్రహిస్తానని వాగ్దానము చేసినచో లేదా ఏ ప్రాణికైన అనుగ్రహించదలచినచో అలాంటి అన్ని రకాల శ్రేయస్సును నేను ఆకాంక్షిస్తున్నాను. ఓ సకల లోకాల సంరక్షకుడా! నేను నీ కరుణాను మాధ్యమము చేసుకొని ఆ శ్రేయస్సును కోరుకుంటున్నాను. ఓ అల్లాహ్! పటిష్ట అనుబంధము గలవాడా!, మార్గదర్శనము, సన్మార్గము చూపువాడా! నేను ప్రళయ దినమునాడు నీ ఆశ్రయమును కోరుచున్నాను. ఆ సుదీర్ఘమైన, శాశ్వతమైన కాలంలో నీ ఆస్థానములో ఉపస్థితులయ్యే నీ ప్రియమైన దాసులతో, రుకూ చేయువారితో, సజ్దా చేయువారితో, తమ వాగ్దానములను పూర్తి చేయువారి సాన్నిహిత్యంతో స్వర్గములో ఉండాలని కోరుకుంటున్నాను. నిశ్చయముగా నీవు చాలా దయ చూపువాడవు, చాలా ప్రేమించేవాడవు. నిర్భయముగా నీవు కొరునదే చేసితీరుతావు. ఓ అల్లాహ్ ! మేము స్వయముగా మార్గభ్రష్టులము కాకుండా, ఇతరులను మార్గ భ్రష్టులను చేయకుండా ఉండునట్టి మార్గదర్శనమును మాకు ప్రసాదించుము. నీ ప్రియమైనవారికి, నీ మిత్రులకు మమ్ము శాంతిస్వరూపులుగా, నీ శత్రువుల కొరకు యుద్ధ సైనికులను చేయుము. నీ అభిమానపు దానము వలన మేము నీ ప్రియులకు అభిమానులుగా, నీ శత్రువుల పట్ల నీ ప్రీతి కొరకు శత్రుత్వం వహించు వారిగా చేయుము. ఓ అల్లాహ్! ఇది మా వినయభరితమైన ప్రార్ధన. దీనిని స్వీకరించుట నీపైనే ఆధారపడి ఉన్నది. ఓ అల్లాహ్ ! ఈ దుఆయే మా ప్రయత్నం మరియు పన్నాగం కూడ. నీపైనే మేము ఆధారపడి ఉన్నాము. ఓ అల్లాహ్ ! మా కోసం మా హృదయాలలో తేజస్సును పుట్టించుము. నా సమాధిని కూడ కాంతివంతముగా చేయుము. నా ముందు వెనకాల కూడ కాంతిని ప్రకాశింపజేయుము. నా కుడి ప్రక్కన మరియు నా ఎడమ ప్రక్కన కూడ వెలుగును ప్రసాదించుము. నా పైన. నా క్రింది భాగమున వెలుగును ప్రసాదించుము. నా వినికిడిలో, నా చూపులలో కాంతిని ప్రకాశింపజేయుము. నా వెంట్రుకలను కూడ కాంతివంతముగా చేయుము, నా చర్మమును కూడ వేరియునట్లు చేయుము. నా మాంసములో, నా రక్తంలో కూడ కాంతిని విరజిల్లింప జేయుము. నా మేథస్సులో, నా ఎముకలలో కూడ తేజస్సును నింపుము. ఓ అల్లాహ్! నా హృదయానికి తేజస్సు గొప్పదనాన్ని చాటిచెప్పుము. మరల నాకు ఆ తేజస్సును ప్రసాదించుము. నా తల నుండి పాదముల వరకు అన్నింటిని తేజస్సుతో నింపుము. మహాత్ముని వస్త్రమును అలంకరించుకోని గౌరవముగా సింహాసనమును అధిష్టించిన ఆ ఉనికి ఎంతో గొప్పది. ఇతరుల పవిత్రతను చర్చించని పవిత్రత కల్గి యున్న ఆ పవిత్రుడు ఎంతో పవిత్రుడు. ఆ అనుగ్రహము, బహుమానమును కల్గి ఉన్న స్వభావం ఎంతో పవిత్రమైనది. ఆ గౌరవమర్యాదలు గల అతడు ఎంతో పవిత్రుడు. ఆ కీర్తి ప్రశంసలు గలవాడు ఎంతో పవిత్రుడు.”

(సునన్ తిర్మిజి, అబువాబు ద్దావత్, బాబ్ అల్లాహుమ్మ ఇన్ని అస్అలూక... హదీస్ 3419)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలు గలవు.

వారు తమ ఒక అనుచరునికి ఇట్లు వ్రాసిరి. దుఆ అరబ్బిలో గలదు. చౌద్రి రుస్తుం అలీ గారికి ఈ దుఆ వ్రాసిరి. يامن هو احب من كل محبوب اغفرلی وتب الی وادخلنی فی عبادك المخلصين- (అల్ హఖమ్, తేది, 10 ఆగష్టు 1901, పుట 9, సంపుటి 5, సంఖ్య 29) అనగా ప్రతి ప్రియుని కంటే ఎక్కువ ప్రేమించగల ప్రియుడా! నన్ను క్షమించుము. నన్ను కరుణించుము. తన వినమ్రపూర్వక దాసులలో నన్ను చేర్చుము. మేము నీ పాపిస్టు దాసులము. మనసు గెలుచుచున్నది. మమ్ములను క్షమించుము. ప్రళయ దినపు బాధల నుండి మమ్ము రక్షించుము.

(బదర్ జులై 26, 1906. పుట 3, సంపుటి 2, సంచిక 30)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గారికి వారు (అ) ఒక లేఖ వ్రాసిరి. అందులో వారు (అ) ఈ దుఆను వ్రాసి పంపిరి.

“ ఓ నా ఉపకారుడా! ఓ నా ఆరాధ్యుడా! నేను ఒక పనికిమాలిన, పాపాత్ముడినైన, పరమ అసమర్థుడినైన ప్రాణిని. నీవు నాపై జరుగు దౌర్జన్యముపై దౌర్జన్యమును చూసి అనుగ్రహమును మించి అనుగ్రహించావు. నా పాపాలతో కూడిన పాపాలను చూసి ఉపకారమును మించి ఉపకరించావు. నీవు సదా నా లోపాలను కప్పి పుచ్చుతూనే ఉన్నావు. ఆపై నీవు నీ అనన్య అనుగ్రహములతో నాకు ప్రయోజనము చేకూర్చుతూనే ఉన్నావు. కావున ఇకపై కూడ నాలాంటి పనికిమాలిన, పాపాత్మునిపై కనికరం చూపుము. మరియు నా తప్పిదాలను, లోపాలను క్షమించుము. నా బాధల నుండి నన్ను విముక్తిడిని చేయ్యి. నీవు తప్ప మరేవ్వరు ప్రయోజనం చేకూర్చువారెవ్వరు లేరు. (ఆమీన్).

(మక్తూబాతే అహ్మద్, సంపుటి 2, పుట 10, లేఖ హజ్రత్ మౌలానా హకీం నూరొద్దీన్ సాహెబ్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్. లేఖ సంఖ్య 2)

అల్లాహ్‌లో లీనమగు దుఆ వారిట్లు నేర్పించిరి.


ఓ సకల లోకాల సంరక్షకుడా! నేను నీ ఉపకారములకు కృతజ్ఞతలు తెలుపలేను. నీవు ఎంతో అపారదయామయుడవు, పరమకారుణ్యమూర్తి. నీ ఉపకారములు నాపై లెక్కలేనన్ని గలవు. నేను నాశనము కాకుండా వుండుటకు నన్ను క్షమించుము. నాకు జీవితము కలుగుటకు నా హృదయములో తన విశిష్ట ప్రేమ పుట్టించుము. నన్ను విస్మరించుము. నీవు ఇష్టపడే పనులు చేయుటకు నన్ను అనుగ్రహించుము. నీ కోపము, ఆగ్రహము నాపై పడకుండా నీ కరుణతో యాచించుచున్నాను. కరుణించుము, కరుణించుము, కరుణించుము. ప్రళయ దినపు బాధల నుండి నన్ను రక్షించుము. ఎందుకనగా ప్రతి శుభము, అనుగ్రహము నీ చేతిలోనే గలదు. ఆమీన్.

(మక్తూబాతే అహ్మద్, సంపుటి 2, పుట 159, లేఖ హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలి ఖాన్ సాహెబ్. లేఖ సంఖ్య 3)

సాధారణంగా ముస్లిములందరిని మనము దుఆలలో గుర్తుంచుకోవలెను. అల్లాహ్ తఆలా వారిలో ఐక్యత ఏర్పరచుగాక! వేభేదాలు దూరమగుగాక! పరస్పర శత్రుత్వములు అంతమగుగాక! ముస్లిముల పరస్పర శత్రుత్వము వలన ముస్లిమేతర శత్రువులు పొందు ప్రయోజనాలను అల్లాహ్ తాలా అట్టి శత్రువుల నుండి అడ్డగించుగాకా! ఏ విధముగా కూడ ఇస్లాంకు నష్టము వాటిల్లకుండా వుందురుగాక!

అల్లాహ్ తఆలా అహ్మదీయ స్త్రీ, పురుషులందరికి పొదుపును పాటించు భాగ్యమును కలిగించుగాక! వారిని అన్ని రకాల నష్టముల నుండి రక్షించుగాక! వారికి స్థిరత్వం ప్రసాదించుగాక! జమాఅత్ వ్యవస్థ, ఖిలాఫత్ వ్యవస్థతో వారు సదా సంబంధము ఏర్పరచుకొని వుందురుగాక! జమాఅత్ వ్యవస్థకు కూడ ప్రజల హక్కును చెల్లించు భాగ్యమునిచ్చుగాకా!. పదవి దారులకు తమ బాధ్యతలను గుర్తించు భాగ్యమును ప్రసాదించుగాకా!. వాఖ్ఫినే నౌ (జీవిత సమర్పితులకు) వారికి సమర్పిత స్ఫూర్తిని అర్థం చేసుకొని జమాఅత్‌కు సేవ చేయు భాగ్యమును కల్గించుగాకా!.

దజ్జాల్ కుట్రలు, దాని మోసము నుండి అల్లాహ్ తఆలా మనలను





రక్షించుగాక! ముసల్మానులను బలహీన పర్చు శక్తుల చేతులను అల్లాహ్ తాలా కట్టిపడవేయును గాకా!. వారి దుర్మార్గముల నుండి ముసల్మానుల కాపాడును గాకా!. వారి వలన కేవలం ముస్లిం ప్రపంచములోనే కాకుండా ప్రపంచమంతట వ్యాపించు వినాశనమును కూడ అల్లాహ్ తాలా దూరం చేయుగాకా!. జమాఅత్ అమరుల స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచుగాక! వారి కుటుంబీకులను అతడు స్వయముగా రక్షించుగాక! దైవమార్గములో ఖైదీలుగా వున్న వారిని త్వరగా విడుదల చేయించుగాక! ఏదో ఒక కష్టనష్టాలతో సతమతమయ్యే వారందరిని అల్లాహ్ తాలా కాపాడుగాకా!. వివిధ దేశాలలో ధార్మిక పరముగా, రాజకీయ పరముగా చిక్కులలో చిక్కుకున్న వారిని కూడ అల్లాహ్ తాలా కాపాడునుగాకా!. శత్రువుల నుండి వారిని రక్షించుగాకా!.

దర్వేషానే ఖాదియాన్, ప్రస్థుతం కొందరే మిగిలి ఉన్నారు. ఖాదియాన్‌లో నివసించుచున్న వారు కూడ కొందరు కష్టములలో వున్నారు, అదే విధముగా పాకిస్తాన్‌లో వుండేవారు కూడ ప్రత్యేకంగా రబ్వాలో వుండేవారు, ప్రభుత్వము తరపు నుండి నేడు తీవ్ర ఇబ్బందికి గురి చేయబడుచున్నారు. అల్లాహ్ తఆలా వారికి అట్టి క్రూరుల నుండి మోక్షము కలిగించుగాక! అల్లాహ్ తఆలా పరిస్థితులను మెరుగు పరచుగాక!

పాకిస్తాన్‌లోనే కాకుండా భారతదేశంలో కూడ కొన్ని ప్రాంతాలలో ముసల్మానులు అధికముగా ఉన్న చోట అహ్మదీయులపై దాడులు జరుగుచున్నాయి. అల్లాహ్ తాలా దాడి చేయువారి చేతులను కట్టివేయుగాకా!.

అదే విధముగా ఇండోనేషియాలో కూడ దుర్మార్గులకు అవకాశము లభించిన ప్రతిసారి అహ్మదీయులపై దౌర్జన్యానికి పాల్పడుచూనే ఉంటారు. కొన్ని రోజుల క్రితం కొద్ది సంఖ్యలో సభ్యులు ఉన్న ఒక జమాఅత్ ప్రాంతము నుండి సభ్యులను వెల్లగొట్టడం జరిగింది. వారు నిరాధారులుగా మిగిలిపోయారు. అల్లాహ్ తాలా వారిని కూడ రక్షించును గాకా! దుర్మార్గుల దుష్కార్యముల నుండి కాపాడుగాకా!. అల్లాహ్ తాలా ముసల్మానులకు తెలివి తేటలను ప్రసాదించాలని నేను ముందు నుండే దుఆ చేస్తున్నాను. ఇప్పుడు మయన్‌లో మరల తీవ్ర దాడులు మొదలైనవి. ఇరాక్‌లో, సీరియాలో వర్గములు, జాతుల విభేదము వలన ఒక ముస్లిం మరో ముస్లిమును హతమార్చుచున్నారు. అల్లాహ్ తఆలా వారికి వివేకము ప్రసాదించుగాక! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బోధనను ఆచరించేటట్లు చేయుగాక! అంతేగాకా నేటి కాలములో అల్లాహ్ తాలా పంపిన మసీహ్ మరియు మహ్దిని విశ్వసించు భాగ్యమును కల్గించుగాకా!. తద్వారా ముసల్మానులు తప్పుడు మార్గములో నడవకుండా ఉందురుగాకా! ఫలితముగా వారి ఇహపరలోకములు చక్కబడును గాకా!.

వివిధ శాఖలలో, జమాఅత్ చందాలలో ధన త్యాగము చేయుచున్న వారందరి కటుంబము, ధనములో అల్లాహ్ తఆలా శుభము కలిగించుగాక! మన కార్యకర్తలలో ప్రచార పనికి నేడు ఎమ్.టి.ఏ. ఒక ప్రధాన పాత్ర పోషించుచున్నది. ఎమ్.టి.ఏ. సేవలకు, ఉచిత సేవకులందరికి అల్లాహ్ తఆలా ప్రతిఫలము నొసంగుగాక! గతము కంటే ఎక్కువ సేవ చేయుటకు వారిని అనుగ్రహించుగాక! ఎం.టి.ఏ ఆఫ్రికా కూడ పెద్ద మొత్తంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. నూతనముగా ఏర్పాటు చేయబడింది. అందులో కూడ అందరు ప్రాంతీయులే సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా వారి విజ్ఞానము, వివేకములో కూడ శుభములను కల్గించుగాకా! వారు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి స్వచ్ఛమైన ఇస్లాం సందేశమును తమ జాతి ప్రజలకు, ప్రపంచీకులకు చేరవేయుదురు గాకా!. ఆమీన్.


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్

Love for All Hatred for None

9949356387
9949146660



మస్రూర్ హోటల్

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ


## జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో ప్రవేశ ప్రకటన 2018

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో "ధార్మిక శాఖ"ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 112 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్షాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/ముఅల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జూలై 2015 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిష్ట్రి ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థునికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2015 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మీడియేట్ ఉత్తీర్నులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్‌ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఓత్సాహికులకు 3 ఆగస్టు 2015 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బి, ఉర్దు, గణిత శాస్త్రము, ఆంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థుని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు. జజాకుముల్లాహు తాలా అహ్‌సనల్ జజా.

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిపోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

**సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి స్వీడన్ మరియు డెన్మార్క్ దేశాల పర్యటన.**

మే 2016, నాటి పర్యటనల నివేదిక

**(మే 17, 2016 మంగళవారం.)**

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 7 గం॥ 35 ని॥ లకు ఆంగ్లములో ప్రసంగించిరి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రసంగమును బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం తో ప్రారంభించి దాని ఆంగ్ల అనువాదమును వినిపించిరి.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించిరి. గౌరవనీయులైన అతిథులారా! మీపై అల్లాహ్ తాలా శుభములను, కరుణను కురుపించుగాకా!. ఈ సందర్భమును పురస్కరించుకొని మా ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమమునకు విచ్చేసిన అతిథులందరికి ముందుగా నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు తెల్పిరి: నేడు మనము అతి భయంకరమైన పరిస్థితిని ఎదుర్కొను చున్నాము. నా దృష్టిలో ప్రపంచ శాంతియే నేడు అత్యంత కీలకమైన సమస్య కనిపిస్తుంది. ఈ భయానక స్థితిలో మనము ఈ సమస్యను ఏవిధముగా అధిగమించగలము?. సమస్త మానవజాతి కుల, మత, వర్గ , రంగు, రూపుల భేదాలను వీడి ప్రేమాభిమానము, శాంతి సామరస్యము, సహనం, పరస్పరం గౌరవించుకోవడం వంటి మానవ సమాజ ప్రాథమిక సిద్ధాంతాలను మేరుగుపర్చాలని నేను భావిస్తున్నాను. ఒకవ్యక్తి అభిమతాన్ని, మతమును, వంశమును ఆధారము చేసుకొని వారితో ప్రత్యేకముగా వ్యవహరించాలి అనే అంశానికి నేడు ప్రపంచములో తావు లేదు. అందుకోసమే ప్రభుత్వము మరియు ధార్మికులు అన్ని విధాల తారతమ్యాలను వీడి సమానత్వముతో వ్యవహరించాలి. ప్రతి ఒక్కరికి వారికి నచ్చిన అభిమతాన్ని ఎంచుకొను స్వేచ్ఛను కల్పించాలి. ఎందుకనగా అతని అభిమతం అతని వ్యక్తిగతం. దాని ప్రభావం కేవలం అతని మనస్సు, మేధస్సు వరకే ఉండును. కావున ప్రతి వ్యక్తికి తమ ధార్మిక బోధనలనుసారం నడుచుకొను స్వేచ్ఛ ఉండాలి.

నేను ముందుగా తెల్పినట్లు మనమందరం కలసి నిజాయితిని మరియు నిశ్చలమైన శాంతిని స్థాపించాలనే ఆకాంక్ష మేరకు ప్రయత్నించాలి. కాని విచారకరమైన అంశం ఏమనగా, నేడు ముస్లిం దేశాలు ప్రపంచములో సుస్థిరతరహితముగా ఉంటూ, తగాదాలకు, యుద్ధాలకు నిలయముగా మారిపోయాయి. అందుకు కారణం ఆయా దేశాల ప్రభుత్వాలు. సలహాదారులు తమ ధార్మిక బోధనలకు ఏ విధమైన ప్రాముఖ్యతను ఇవ్వడం లేదు. కాని పాశ్చాత్య దేశాలలో ఉన్నవారు కూడ ఆ ఆపదల నుండి సురక్షితముగా ఉన్నామని భావించుకోకూడదు. ఎందుకనగా నేడు ప్రపంచము మొత్తం సంకోచించుకపోయి ఒక కుగ్రామముగా మారింది. ఫలితముగా ప్రపంచములో ఒక మారు మూల ప్రాంతములో ఉద్భవించిన ఒక ఉపద్రవం, దాని ప్రభావం కేవలం ఆ ప్రాంతం వరకే పరిమితమై ఉంటుందనేది అసాధ్యం. ముస్లిం దేశాలలో నెలకొన్న అస్థిరత ప్రతిరోజు ప్రపంచములోని ఇతర ప్రాంతాలపై ప్రభావాన్ని చూపడంను మనము చూస్తూనే ఉన్నాము. వాస్తవానికి దాని ప్రభావం నేడు స్వీడన్‌పై ప్రత్యక్షముగా పడడాన్ని కూడ మనము చూస్తూనే ఉన్నాము.

నేడు సుదూర ప్రయాణాలు చేయడం కూడ సులభతరమైనది. గత సంవత్సరము కోట్లలో కాకుండా లక్షల సంఖ్యలోనైన ప్రజలు యుద్ధాలకు ప్రభావితులై సిరియా, ఇరాక్ దేశాలను వీడి ఉజ్వల భవిష్యత్తు కోసం అన్వేషిస్తూ ఇక్కడి పాశ్చాత్య దేశాలకు వలస వచ్చారు. స్వీడన్ దేశము మరియు స్వీడిస్ ప్రజలు విశాల హృదయ దృక్పథం కల్గి ఉ న్నందున తమ దేశ ప్రజల కన్న రెట్టింపు స్థాయిలో వలస వచ్చిన పీడిత ప్రజలను స్వీకరించింది. ఇంత పెద్ద మొత్తంలో వలసవాదులను తమలో అంతర్గం చేసుకొనుటకు వారు చూపించిన సహనం నిజానికి స్వీడన్ ప్రజలు దయాహృదయమును, విశాల భావమును కల్గి ఉన్నారని నిరూపిస్తుంది. ఆ దయాస్ఫూర్తి ఇక్కడకు వలస వచ్చిన వారిపై చాలా పెద్ద బాధ్యతను మోపుతుంది. ఆపై వారు ఇక్కడ శాంతిమయమైన ప్రజానికంగా , ఇక్కడి ప్రభుత్వానికి, ప్రజానికానికి కృతజ్ఞులుగా ఉంటూ జీవితం సాగించాలని ఆశిస్తుంది.

నిజానికి ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించిరి: తమ సాటి వారికి కృతజ్ఞుడు కాని వ్యక్తి వాస్తవవానికి అల్లాహ్ తాలాకు కూడ కృతజ్ఞుడు కాడు. కావున ఈ వలసవాదులు, ఆశ్రయదారుల ధార్మిక బాధ్యతేమనగా ఈ దేశం వారిని ఇక్కడ నివసిస్తూ, ఇక్కడి నుండి ప్రయోజనం పొందమని అనుమతి నిచ్చి ఉపకారం చేసినందున ఆ ఉపకారంను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఈ వలసవాదులు శాంతియుత జీవినం కోసం తమ గత జీవితంను విడిచిపెట్టి ఇక్కడికి చేరుకొనిరి. వారికి శాంతియుతమైన జీవితం లభించిన తరువాత వారు సామరస్యముగా ఇక్కడి సమాజంలో జీవించడం, ఇక్కడి చట్టాలను అనుసరించడం వారి నైతిక బాధ్యత. వలస వాదులందరు ఇక్కడి సమజానికి ప్రయోజనకరముగా మారాలి. అంతేగాకుండా దేశమును ప్రేమించడం కూడ విశ్వాసములో ఒక భాగమేనని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు బోధించిన బోధనలను ప్రతి ముసల్మాను గుర్తుంచుకోవాలి. కావున తమకు ఆశ్రయం కల్పించినట్టి దేశాలపట్ల పూర్తి విధేయతను కనబర్చడం, తమ శక్తి సామర్థ్యములను , తెలివి తేటలను ఆయా దేశాల అభివృద్ధి కోసం పాటుపడడం కూడ వలసవాదుల ప్రాథమిక బాధ్యత.

ప్రభుత్వం కూడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా వారు కేవలం వలసవాదులకు సౌకర్యలు కల్పించుటలోనే మునిగి పోకూడదు. అలా చేసినచో వారి దేశ అసలైనపౌరుల హక్కులు చెల్లించుటలో జాప్యం జరుగును. తమ కన్న వలస వాదులకే అధిక ప్రాధాన్యత నిస్తున్నారని ఈ దేశ ప్రజలు ముందు నుండే మీడియా ద్వారా పిర్యాదులు చేస్తున్నారు. ఒక నివేదిక ప్రకారం ఇక్కడి పౌరసత్వం గల ఒక వృద్ధ మహిళకు సరిగా వైద్యం అందించలేదని చర్చ గలదు. వారు ఆసుపత్రిలో ఉన్న సమయంలో వారికి సరిపడ భోజన సౌకర్యం కల్పించలేదు. మరోవైపు వలసవాదుల పట్ల చాలా శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఈ నివేదిక ఎంత వరకు సత్యమైనదో దేవుడికే తెలుసు. కాని ఒకవేళ ఇలాంటి నివేదికలో వాస్తవము ఉన్నచో ఇది ఆలోచించవలసిన మరియు భయానక విషయమగును. ఒకవేళ ఈ విధముగానే వలస వాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినచో చాలా భయానక పరిస్థితులు ఎదురవును. ఇలాంటి అసమానతల వలన ఇక్కడి ప్రజలలో ఇక్కడి ప్రభుత్వం పట్ల అయిష్టత, ఏవగింపు వచ్చును. ఇవి అతి తొందరలో వలసవాదులను ద్వేషించు విధముగా కూడ మారవచ్చును. స్వీడిస్ ప్రజలు చాలా విశాల హృదయప్రియులని చాలా కాలముగా గుర్తించబడుతుంది. కాని వారి పట్ల విచక్షణ చూపినచో ఈ స్ఫూర్తి ఒక్కసారిగా మర్పును సృష్టించును. ఫలితముగా సమాజములో గల శాంతిభద్రతలకు విఘాతం కలుగవచ్చును. ఆ తరువాత ఈ మార్పు వలస, ఆశ్రయ వాదులకు ప్రయోజనం చేకూర్చుటకు బదులు విద్వేశము, ఘర్షణలను పెంచుటలో కీలక పాత్ర పోషించును.

కావున నేను ప్రభుత్వ ఉన్నతాధికారులకు, ప్రజా ప్రయోజ

నాధికారులకు తెలియజేయునదేమనగా స్థానిక ప్రజల హక్కులు ఏ విధముగా కూడ హరించిపోవని, వారిపై ఎలాంటి దుష్ప్రభావం పడదనే గట్టి నమ్మకాన్ని వారికి కల్పించాలి. ఇది భావోద్వేగమునకు చెందిన అంశం. దీనిని ఎంతో సున్నితముగా, శ్రద్ధతో చేపట్టవలెను. ఎందుకనగా ఒకవేళ స్థానిక ప్రజలలో వలసవాదుల పట్ల ద్వేశము పెరిగినచో అతి భయంకరమైన పరిణామములను చూడవలసి వచ్చును. స్థానికులు వలసవాదులకు వ్యతిరేకముగా పోరాడుదురు. ఆపై వారిని తమ సామాజిక జీవనం నుండి దూరము చేయుదురు. అలా ఒంటరితనంను అలవర్చుకోలేని వలసవాదులు బహుశ సంఘ విద్రోహ శక్తుల చేతులకు జిక్కి విద్రోహ కార్యకలాపాలకు పాల్పడవచ్చును. ఇలా ఒక దుష్ట శక్తి పన్నాగానికి గురి అయ్యి జాతి, దేశ శాంతి భద్రతలకు భంగం చేకూర్చవచ్చును.

ఒకవేళ దురదృష్టవశాత్తు ఒకరిద్దరు సంఘ విద్రోహ శక్తులకైన విధ్వసం సృష్టించడంలో విజయం చేకూరినచో అట్టి చర్య ఈ దేశీయుల ఆనందమునకు, రక్షణకు, సురక్షతకు చాలా పెద్ద సమస్యగా మారుతుంది. కావున నేను ముందుగా తెల్పినట్లుగా మొదట సమానత్వంను పాటించాలి, ఆ తరువాత ఎంతో జాగ్రతగా సంఘ విద్రోహ శక్తులపై దృష్టిని కేంద్రీకరించాలి. వాలసవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న ఈ ప్రభుత్వాలు మీరు త్వరగా మీ స్వశక్తితో నిలబడతారని, ఈ దేశ అభివృద్ధికి పాటుపడతారని ఆశిస్తున్నట్లుగా వారికి విడమర్చి చెప్పాలి. రెండవ విషయమేమనగా స్వీడన్ ప్రభుత్వం మానవత సేవా దృక్పథంను నెలకొల్పుచూ వలసవాదులకు ఆశ్రయం కల్పించిందని, కావున వారు ప్రేమాభిమానాలతో, సేవా దృక్పథంతో వారిని స్వాగతించాలని ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలి. నేను మరల మీకు తెలుపునదేమనగా మీరు ఈ వలసవాదులను మీ సమాజంలో అంతర్లీనం చేసుకొనుము. లేనిచో పరిస్థితులు చేతులు దాటి పోవును. తరువాత చక్కదిద్దడం కష్టతరమగును.

ఇక ఇస్లాం బోధనల విషయానికి వచ్చినచో ఇస్లాం శాంతి, సామరస్యములు, ప్రేమాభిమానములతో కూడిన ధర్మమని నేను మీకు మరొకసారి నమ్మకముతో తెలుపుచున్నాను. తమ తమ దేశములను ప్రేమించువారు కావాలని, వినయ విధేయతలతో నడుచుకోవాలని, ఆ దేశ చట్టాలనుసారం నడుచుకోవాలని ఇస్లాం ధర్మం ముసల్మానుల నుండి ఆశించుచున్నది. ఇక్కడి పాశ్చాత్య దేశ ముసల్మాను పండితులు ఈ దేశానికి వచ్చే ముసల్మానులకు కూడ ఈ సందేశము నివ్వాలి. ఈ దేశానికి, దేశ ప్రజలకు కృతజ్ఞులుగా ఉండాలని వారికి నచ్చజెప్పాలి. వారికి ఒక నూతన జీవితం లభించిందని, తమ పిల్లలను ఎలాంటి తగాదాలు, యుద్ధాలు లేని దేశములో పోషించుకునే అవకాశం లభించిందని వారికి గుర్తు చేయాలి. అందుకే వారు ఈ నూతన గృహాన్ని గౌరవించి, దీనిని కాపాడుకోవడానికి ప్రయత్నించాలి.

నా ప్రసంగమును కొనసాగించుచూ నేను కొన్ని ఇస్లాం బోధనలను మీ ముందు ప్రస్తావించెదను. నా దృష్టిలో ఈ బోధనలు సామాజిక స్థాయిలో శాంతియుత వాతవరణంను నెలకొల్పడంలో చాలా ప్రాముఖ్యతను వహిస్తాయి. పవిత్ర ఖుర్ఆన్‌లోని మాయిదా అధ్యాయపు 9వ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా బోధించాడు: " ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృడముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులైయుండుడు. ఒక జాతి పట్ల మీకు ఉన్న శత్రుత్వము దానికి మీరు అన్యాయము చేయకుందురు గాకా! న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు విధితమే. "

ఈ సూక్తి యొక్క పదాలు ఎంతో వివరణాత్మకముగా గలవు. తమ శత్రువుల పట్ల కూడ ఈర్ష్య, అసూయ చెందకూడదని, వారితో ప్రతీకారం తీర్చుకొనుటకు ప్రయత్నించకూడదని, వారు ఎలా ఉన్నను వారితో ఎల్లప్పుడు న్యాయబద్ధముగా వ్యవహరించుమని ముసల్మానులకు బోధించడం జరిగింది. సమాజంలో శాంతిని నెలకొల్పుటకు ఇది ఎంతో ఉత్తమమైన బోధన. ముసల్మానులు కేవలం న్యాయబద్ధముగా ఉండాలని మాత్రమే ఇస్లాం ధర్మము బోధించడం లేదు. అందుకు తగిన ప్రామాణికమును కూడ సూచించడం జరిగింది. పవిత్ర ఖుర్ఆన్‌లోని నిసా ఆధ్యాయములోని 136వ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు.

"ఓ విశ్వాసులారా! మీకు , మీ తల్లిదండ్రులకు, మీ బంధువు మిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటింపుడు. అల్లాహ్‌కు సాక్షులుగా నుండుడు."

న్యాయము, ధర్మమమును స్థిరపర్చుట కొరకు తమకు గాని, తమ తల్లిదండ్రులకుగాని, తమ సమీప బంధువుమిత్రులకు గాని వ్యతిరేకముగా సాక్ష్యమివ్వలసి వచ్చినచో సిద్ధముగా ఉండుమని ఇస్లాం ధర్మము ముసల్మానులకు బోధించినది. ఖచ్చితముగా ఇంతకు మించిన న్యాయ ప్రమాణికము మరొకటి ఉండదు. ఈ బోధనలే ప్రపంచములో న్యాయమును నెలకొల్పును.

అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్ హుజ్‌రాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో కూడ శాంతి స్థాపనకు కావలసిన సువర్ణ సూత్రాలను పేర్కొనడం జరిగింది. అందులో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఒకవేళ జాతులు గాని, వర్గాలు గాని పరస్పరం తగాదలాడుచున్నచో ఇతర వర్గీయులు ఏకమై వారి తగాదకు సరియైన శాంతియుత పరిష్కారమును చూపవలెను. ఒకవేళ శాంతియుత పరిష్కారము లభించనిచో దుర్మార్గం, దౌర్జన్యం నుండి వారిని ఆపుటకు ప్రయత్నించవలెను. ఇందుకై ఇతర జాతుల వారందరు ఒకరు మరొకరితో జత కట్టవలెను. ఒకవేళ ప్రపంచము ఈ సువర్ణ సూత్రమును అర్థం చేసుకున్నచో నేడైన సంభవించభోయే యుద్ధము నుండి మానవజాతిని రక్షించుకున్న వారమగుదుము.

ఈ కొద్దిపాటి సమయంలో నేను కేవలం కొన్ని ఉదాహారణలనే ప్రస్తావించాను. మీరు మీడియా ద్వారా ఇస్లాంను గూర్చి విన్నవి, చదివినవి ఇస్లాంను గూర్చిన వాస్తవాలు కాదని వీటి ద్వారా కూడ నిరూపణ అవుతుంది. పవిత్ర ఖుర్ఆన్ ఉగ్రవాదమును గాని, విద్రోహశక్తులను వ్యాపింపజేయు గ్రంథము కాదు. అది కేవలం ప్రేమానురాగాలు, సానుభూతి, మానవత్వంను గూర్చిన బోధనలనే బోధిస్తుంది. ఒకవేళ ముసల్మానులు తమ ధార్మిక బోధనలను అనుసరించినచో దేశంలో ఇలాంటి మత ఘర్షణలు, అంతర్‌యుద్ధాలు జరుగేవి కావు. వారి సమస్యలు ఇతర దేశాల వారకు వ్యాపించక పోయేవి.

అందుకే ఒకవేళ మనము ఇస్లాం యొక్క వాస్తవ రూపమును చూడదలచినచో మనము ముందుగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి నలుగురు ఖలీఫాల కాలమును క్షుణ్ణముగా ఆధ్యాయణం చేయాలి. ఇస్లాం ధర్మము శాంతిని, సమన్యాయమును నెలకొల్పు ఒక జ్యోతి అని, అది ప్రపంచ స్థాయిలో ధార్మిక స్వేచ్ఛను మరియు భావహక్కును కల్పించిందని వారు నెలకొల్పిన ఉదాహారణలు నిరూపిస్తున్నాయి. ఉదా॥ రెండవ ఖలీఫా హజ్రత్ ఉమర్ రజియల్లాహు అనుహు కాలములో ఇస్లాం సిరియా వరకు వ్యాపించినది. అక్కడ ఒక ఇస్లాం సామ్రాజ్యం ఏర్పాటు చేయడమైనది. కాని రోమన్‌లు దాడులు అధికమవడం వలన ముసల్మానులకు ఆ సామ్రాజ్యంను తప్పని పరిస్థితిలో వదిలి పెట్టవలసి వచ్చింది. ఈ వాస్తవానికి చరిత్ర కూడ సాక్షముగా నిలిచింది. ముసల్మానులు సిరియాను వీడుచుండగా క్రైస్తవ ప్రజానికానికి కన్నులు వెంట కన్నీరు కారాయి. ఎంతో దగ్ధ స్వరంతో ముసల్మానులు వారి దేశానికి తిరిగి రావాలని దుఆలు చేయసాగిరి. ఎందుకనగా ముస్లిం ప్రభుత్వాలు తమ హక్కులను ఏ విధముగా కాపాడారు

అనే విషయాన్ని వారు గమణించారు. కాని చాలా దు:ఖకరమైన, బాధాకరమైన విషయమేమనగా, నేటి కాలములో ముస్లిం ప్రభుత్వాల, ముస్లిం మార్గదర్శకులు తమ ధర్మపు వాస్తవ బోధనలను మరచిపోయారు. వారు కేవలం తమ శక్తిని పెంచుకోవడం, తమ స్వప్రయోజనాలను చూసుకోవడం, తమ కుర్చీని కాపాడుకోవడంలోనే నిమగ్నమై ఉన్నారు. వారి దౌర్జన్యాల వలన, వారు చేస్తున్న అన్యాయాల వలన స్థానిక ప్రజానికం నిరాశ, నిస్పృహలకు గురవుచున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని ఉగ్రవాద సంస్థలు, విద్రోహ శక్తులు వారి నుండి తమ లాభమును పొందుచున్నవి.

మొత్తానికి ఈ క్లిష్ట పరిస్థితులలో అగ్రరాజ్యాలు, అంతర్జాతీయ సంస్థలు న్యాయబద్ధముగా నడుచుకోవాలి. ఎక్కడైనా తగాదాలను చూసినచో అంతర్జాతీయ న్యాయస్థానం వంటి ప్రాపంచిక సంస్థలు నిస్వార్థముగా, ఎలాంటి వ్యత్యాసాలను చూపకుండా ఇరుపక్షాలవైపు న్యాయబద్ధముగా వ్యవహరించాలి. వారి ఉద్దేశం కేవలం సామరస్యతను నెలకొల్పి, ఇరు పక్షాల మధ్య సత్సంబంధాలను నెలకొల్పుటయే కావలెను. సత్యమేమనగా గతములో అగ్రదేశాలు గాని, అంతర్జాతీయ సంస్థలు గాని న్యాయబద్ధముగా వ్యవహరించినచో నేడు ఈ అస్థిరత మనకు కనిపించేది కాదు. మనము ఇంతటి సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనే వారము అంతకన్న కాదు.

మరల పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్ మోమినూన్ అధ్యాయములోని 9వ సూక్తి లో అతి విలువైన ఇస్లాం బోధనను బోధించడమైనది. అందులో ఈ విధముగా గలదు. " తమ న్యాసములను, తమ వాగ్దానములను నెరవేర్చువాడే అసలైన ముసల్మానుడు." అనగా వారికి అప్పగించిన బాధ్యతలను వారు తప్పకుండా నెరవేర్చుటకు ప్రయత్నించెదరు. నా దృష్టిలో ఈ బోధన కేవలం ముసల్మానుల కొరకే బోధించడం లేదని భావిస్తున్నాను. ఇది ప్రపంచ దేశాలన్నింటికి, జాతులన్నింటికి చెందిన ఒక అంతర్జాతీయ సిద్ధాంతము. అన్ని దేశాల ప్రభుత్వాలకు, అన్ని సంస్థలకు కొన్ని న్యాసములు గలవు. వారి నిర్వాహకులు నిజాయితిగా, స్వచ్ఛతతో ఉంటూ, విశ్వాసంతో, న్యాయబద్ధముగా వ్యవహరిస్తూ ఆ న్యాసముల హక్కులను చెల్లించాలి. ఇది వారి బాధ్యత. ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వాల, రాజకీయ నాయకుల బాధ్యత. జాతి భవిష్యత్తును కాపాడాలి. ఈ బాధ్యతను సాధారణమైనదిగా పరిగణించ రాదు. అదే విధముగా అంతర్జాతీయ న్యాయస్థానము బాధ్యతేమనగా రాబోవు తరాల వారిని యుద్ధాల నుండి దూరముగా ఉండుటకు తగు చర్యలు చేపట్టాలి. ఒకరు మరొకరితో కలసి శాంతియుతముగా ఉండునట్లు చేయుట. ప్రపంచ శాంతిని నెలకొల్పుట. ఏ ఏ పరిణామాల వలన 20వ శతాబ్దములో రెండు ప్రపంచ యుద్ధాలు జరిగినవో అట్టి పరిణామాల నుండి మానవజాతిని కాపాడుటయేనని అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ ముఖ్యోద్దేశమని ఎంతో స్పష్టముగా తెలుపడం జరుగుతుంది. కావున ఈ బాధ్యతలను ఎల్లప్పుడు తమ దృష్టియందుంచుకొని వాటిని పూర్తి చేయుటకు కృషి చేయాలి. ప్రపంచ శాంతి ప్రాముఖ్యతను గుర్తించి నేటి కాలంలో దాని స్థాపనకే అధిక ప్రాధాన్యతనివ్వాలి. కాని ఈ అంశానికే వారు ఎలాంటి ప్రాధాన్యత నివ్వక పోవడం చాలా విచారకరమైన విషయం.

నేను మీకు మరల తెల్పునదేమనగా, ఒకవేళ అందరు తమ బాధ్యతలను గుర్తించి, న్యాయబద్ధముగా వ్యవహరించి, పరస్పర హక్కులను నెరవేర్చినచో మన తలపై కమ్ముకున్న యుద్ధ మేఘాలను నేడు కూడ మనం దూరం చేసుకోవచ్చును.

నేను మరొకసారి ప్రపంచపు అగ్రరాజ్యాలకు తెలియజేయునదేమనగా, మనస్పూర్తిగా, స్వచ్ఛతతో వారు ప్రపంచ శాంతికోసం పాటుపడాలి. అల్లాహ్ తాలా ఈ ప్రాపంచికులకు వివేకమును ప్రసాదించుగాకా! మానవజాతి మనుగడ మరియు విశృత ప్రయోజనాల కోసం తమ స్వీయ ప్రయోజనాలను ప్రక్కనపెట్టే భాగ్యమును ప్రసాదించుగాకా! ఒకవేళ మనము వీటిని అమలు చేయనిచో నేను గతంలో కూడ ఎన్నో సార్లు చెప్పాను, ప్రపంచము మూడవ ప్రపంచ యుద్ధం వైపు ఎంతో వేగముగా పరుగెడుతుంది. దాని దుష్ప్రభావం రాభోయే కొన్ని తరాల వారి వరకు పడుతూనే ఉంటుంది. ఎందుకనగా అనేక దేశాల వద్ద న్యూక్లియర్ బాంబులు ఉన్నాయి. ఈ యుద్ధ పరిణామాలు మనం ఊహకందని స్థాయిలో గలవు. కావున మనలో ప్రతి ఒక్కరు తమ భావి తరాలను ప్రశాంతమైన వాతవరణంలో విడిచి వెళ్ళుచున్నామా? లేకా యుద్ధాలకు, రక్తపాతాలకు, అనుక్షణం తల్లడిల్లి పోయే వర్ణించలేని విషాద వాతవరణంలో వడిచి వెళ్ళుచున్నామా? అని ఒక్కసారి ఆలోచించాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా మరల ఇలా ప్రసంగించిరి. అల్లాహ్ తాలా మానవ జాతి మనుగడను కాపాడుగాకా? మనందరిని కరుణించుగాకా! ఇతరులతో న్యాయబద్ధముగా, వివేకముతో, ప్రయోజనకరముగా వ్యవహరించు భాగ్యమును మనందరికి అనుగ్రహించు గాకా! మన పిల్లలను, రాబోవు తరాల వారిని రక్షించుకునే శక్తిని ప్రసాదించు గాకా! ఈ పదాలతోనే నేను మీ నుండి అనుమతి కోరుచున్నాను. కాని మీ అందరు మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందున మరొకసారి మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. అల్లాహ్ తాలా మీ అందరిని అనుగ్రహించు గాకా! చాలా చాలా కృతజ్ఞతలు.

హుజూర్ గారి ఈ ప్రసంగము 8గం॥ 05 ని॥ వరకు కొనసాగింది. ప్రసంగం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దుఆ చేయించారు. అందరు సభీకులందరు తమ తమ సాంప్రదాయం ప్రకారం పాల్గొన్నారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు పార్లమెంట్ సభ్యులను బహుమానాలతో సత్కరించిరి.

హుజూర్ అన్వర్ గారి ప్రసంగం తరువాత కార్యక్రమము ప్రకారం హుజూర్ గారితో కలసి అతిథులందరు భోజనం చేశారు. ఆ తరువాత అతిథులు ఒక్కొక్కరుగా హుజూర్ అన్వర్ గారిని మర్యాద పూర్వకముగా కలుసుకునే భాగ్యమును పొందినారు. చాలా మంది అతిథులు హుజూర్ అన్వర్ గారితో కొన్ని అంశాలపై చర్చించి ఆ తరువాత ఫోటో దిగే అవకాశమును కూడ పొందారు.


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 19 JUL 2018 Issue No. 29

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## ఆహారములలో నిరాడంబరత, ధార్మికత:- (2వ భాగం.)

హజ్రత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి: ఒకసారి వారు చాలా రోజులుగా ఆకలితో ఉండిరి. ఏడు పూటలు వారు భోజనం చేయనందున ఏర్పడిన ఆకలి బాధతో వారు ఒకరోజు మస్జిద్ ద్వారము ముందు నిలబడిరి. దైవికముగా హజ్రత్ అబూబకర్ (రజి) అక్కడి నుండి వెళ్ళుచుండిరి. పేదలకు ఆహారము తినిపించే ఆదేశము గల ఒక సూక్తి భావమును గూర్చి వారిని అడిగిరి. వీరికి ఈ సూక్తి భావము తెలియదని హజ్రత్ అబూబకర్ (రజి) భావించి, ఆ సూక్తి భావమును తెల్పి అక్కడి నుండి వెళ్ళిపోయిరి. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఈ సంఘటనను ఇతరులకు తెలుపేటప్పుడు హజ్రత్ అబూబకర్ (రజి)నకు నా కన్న ఎక్కువ పవిత్ర ఖుర్ఆన్ భావము తెలుసునా?. వారు ఈ సూక్తి భావమును గమనించి నా ఆకలి తీర్చేదరని నేను ప్రశ్నించితినని కోపగించుకునేవారు. ఇంతలోనే హజ్రత్ ఉమర్ (రజి) కూడ అక్కడికి వచ్చిరి. వారిని కూడ నేను ఈ సూక్తి భావమును అడిగితిని. హజ్రత్ ఉమర్ (రజి) కూడ ఈ సూక్తి భావమును తెలిపి అక్కడి నుండి వెళ్ళిపోయిరి. అనుచరులు యాచించుటను ఇష్టపడేవారు కాదు. అబూహురైరహ్ (రజి) ఇట్లు తెల్పిరి. ఇక అడుగనిదే ఆహారము లభించదని భావించి నేను నిర్ఘాంతపోయి ఆకలి బాధ భరించలేక క్రింద పడిపోవుచుంటిని. నేను ద్వారము నుండి ముఖము త్రిప్పక ముందే ఎంతో ప్రేమతో కూడిన పిలుపు వినిపించినది. అబూహురైరహ్! అబూహురైరహ్! అని నన్ను ఎవరో పిలుచుచుండిరి. నేను నా ముఖమును త్రిప్పి చూడగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటిలోని కిటికి వద్ద నిలబడి నవ్వుచుండిరి. ఓ అబూహురైరహ్! ఆకలితో ఉన్నావా? అని ప్రశ్నించిరి. ఓ రసూలుల్లాహ్! అవును ఆకలితో ఉన్నానని సమాధానం ఇచ్చితిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంట్లో కూడ భుజించుటకు ఏమియు లేదు. ఇప్పుడే ఒక వ్యక్తి పాలు పంపించినాడు. నీవు మస్జిద్‌లోకి వెళ్ళి చూడుము. మన వలే ఎవరైన ఆకలితో ఉండవచ్చుననిరి. అప్పుడు అబూహురైర (రజి) తన మనస్సులో నేను ఎంతో ఆకలితో ఉన్నాను. నేను ఒక్కడినే ఆ పాలను త్రాగగలను. అలాంటింది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతరులను కూడ పిలుచుకొని రమ్మని ఆదేశించిరి. ఇకపై నాకు సరిపడునన్ని పాలు కూడ లభించవని ఆలోచించుకోసాగిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినందున వారు మస్జిద్‌కు వెళ్ళి చూడగా మరో ఆరుగురు కూర్చొని ఉండిరి. వారిని కూడ వెంటబెట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారము వద్దకు వచ్చిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహివసల్లం ఆ ఆరుగురిలో ఒకరికి పాల పాత్రను ఇచ్చి త్రాగమని ఆదేశించిరి. అతడు పాలు త్రాగి ఆగిన పిమ్మట మరికొన్ని పాలు త్రాగమని బలవంతపెట్టిరి. మూడవ సారి కూడ బలవంతపెట్టి అతనితో పాలు త్రాగించిరి. ఈ విధముగా ఆ ఆరుగురికి వరుసగా వారు (స) పాలు త్రాగించిరి. ప్రతి సారి ఇక నాకు వరకు వచ్చేసరికి ఏమియు మిగలవని నేను ఊహించుకునే వాడిని. అలా ఆ ఆరుగురు త్రాగిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పాల పాత్రను నాకు అందించిరి. ఆ పాత్రను చూడగా అందులో చాలా పాలు ఉన్నట్లుగానే కనిపించినవి. నేను పాలు త్రాగిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బలవంతపెట్టి మూడుసార్లు నాతో పాలు త్రాగించిరి. నేను త్రాగిన తరువాత మిగిలిన పాలను స్వయముగా వారు త్రాగి అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచూ ద్వారమును మూసుకొనిరి. (బుఖారి, కితాబు ర్రిఖాఖ్)

అల్లాహ్ తాలానే నమ్ముచు ఆకలి బాధను భరించవలెనని, సైగలతో కూడ ఇతరులను అడుగరాదని అబూహురైరహ్ (రజి)కు సూచించుట కొరకే బహుశ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అందరి తరువాత వారికి పాల పాత్ర ఇచ్చి ఉండిరి.

హుజూర్ (స) కుడి చేతితోనే భుజించేవారు. మంచినీళ్ళు కూడ కుడి చేతితోనే త్రాగేవారు. మంచినీళ్ళు త్రాగునప్పుడు మూడుసార్లు మధ్యలో ఆగి శ్వాస తీసుకొని త్రాగేవారు. ఇందులో ఒక వైద్యానికి చిట్కా గలదు. ఒకే శ్వాసలో త్రాగడం వలన నీటి ఒత్తిడి వలన జీర్ణకోశము చెడిపోవును. ఆహారములో తాజాగా ఉన్న పదార్థములనే భుజించవలెననే నిబంధనను వవారు పాటించేవారు. కాని నిరుపేదల హక్కులకు భంగము కలగకుండా జాగ్రత్త పడేవారు. వారు చాలా సాధారణ ఆహారము తీసుకునేవారు. కాని ఎవరైన రుచికరమైన భోజనమును అందించినచో దానిని తిరస్కరించకుండా స్వీకరించేవారు. రుచికరమైన ఆహారము కొరకు వెదికేవారు కాదు. తేనే, ఖర్జూర వారికి అత్యంత ఇష్టకరమైనవి. ఖర్జూర పండుకు విశ్వాసికి ఒక బంధమున్నదని వారు (స) ప్రవచించేవారు. ఖర్జూరవు ఆకులు, పొట్టు కాయం, పండు, గింజలు అన్ని ప్రయోజనకరమైనవే. అందులో ఏ పదార్థము వృథా కాదు. అటులనే విశ్వాసి చేయు ఏ కార్యము కూడ వృథా కాదు. అతని ప్రతి కార్యము మానవ జాతికి లాభదాయకముగా నుండును.

### 124 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz